

గౌరవవందనం స్వీకరిస్తున్న మంత్రి



71 మీటర్ల జెండాతో ర్యాలీ

ఆంధ్రజ్యోతి

వికారాబాద్

బుధవారం 16 ఆగస్టు 2017 / 20



స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో
జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవుదాం
రూ.1187 కోట్లతో మిషన్ భగీరథ పనులు
రూ.745.11 కోట్లతో 91 రోడ్లు, బ్రిడ్జీల నిర్మాణం
1960 డబుల్ బెడ్‌రూంల నిర్మాణానికి రూ.98.78 కోట్లు
జిల్లాలో 1,00,817 మంది లబ్ధిదారులకు 'ఆసరా' పింఛన్లు
4,280 మంది ఒంటరి మహిళలకు జీవనభృతి
జిల్లాలో 1060 మంది బాలింతలకు కేసీఆర్ కిట్ల పంపిణీ
'మిషన్ కాకతీయ' కింద జిల్లాలో 1207 చెరువుల పునరుద్ధరణ
రుణమాఫీ పథకం కింద 1,44,537 మంది
రైతుల ఖాతాల్లో రూ.517.50 కోట్లు జమ
పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య దిన
వేడుకల్లో మంత్రి మహేందర్‌రెడ్డి

సమగ్రాభివృద్ధి దిశగా అడుగులు..

7లో



స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో జిల్లా సమగ్రాభివృద్ధికి అందరం పునరంకితం కావాలి. స్వాతంత్ర్య సాధనలో మహనీయులు చూపిన త్యాగనిరతి స్ఫూర్తిగా తీసుకుని సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు సాగుదాం. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సర్కారు పనిచేస్తోంది. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది.

- మంత్రి మహేందర్‌రెడ్డి



జెండా ఎగురవేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

అపశృతి.. వివాదం...

పరిగి పట్టణంలోని ఏసు స్నేహ నిలయంలో పైభాగంలో శిలువ ఏర్పాటు చేసిన స్తంభానికి జాతీయ జెండా ఎగురవేయడం పెద్ద దుమారం చెలరేగేలా చేసింది. కాగా, కొడంగల్ మండలం, పెద్ద నందిగాం ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండాను హెచ్ఎం తలకిందులుగా ఎగురవేశారు.



3 లో

ఒకే.. ఒక్క టీకా..

చిన్నారులకు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కల్పించేందుకు, ప్రధానంగా తట్టు వ్యాధి కారణంగా తలెత్తే సమస్యల నివారణకు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మీజిల్స్ రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సినేషన్ కొత్తగా ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా గురువారం నుంచి ప్రారంభం కానుంది.



7 లో

ప్రోత్సాహక అవార్డు అందుకున్న జాన్సన్

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి పీడబ్ల్యూ జాన్సన్ సీఎం కేసీఆర్ చేతుల మీదుగా రాష్ట్ర ప్రోత్సాహక అవార్డు అందుకున్నారు. గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సీఎం చేతుల మీదుగా కాంస్య పతకం, రెండు లక్షల చెక్కు, ప్రశంసాపత్రం, అదనపు ఇంక్రిమెంట్ పత్రాన్ని అందుకున్నారు.



7 లో

ఉత్తమ పురస్కారాలు

71వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం వికారాబాద్ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు రవాణా శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి. కలెక్టర్ దివ్య దేవరాజన్, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఉత్తమ పురస్కారాలు అందజేశారు.





71 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

వికారాబాద్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవీ సేవాదళ్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలో 71 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాలె లక్ష్మణ్ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ పతాకాన్ని శ్రీవివేకవాణి విద్యాలయం, న్యూ గీతాంజలి విద్యాలయం విద్యార్థులు, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవీ సేవాదళ్ సభ్యులు ఎన్టీఆర్ చౌరస్తా నుంచి ఎంఆర్‌పీ చౌరస్తా వరకు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్‌కుమార్, శివారెడ్డిపేట సొసైటీ చైర్మన్ కిషన్‌నాయక్, మాజీ కౌన్సిలర్ బదరీనాథ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ముట్పూరి సత్యనారాయణ, దోమ శ్రీధర్, పోకల సతీష్, దోమ శ్రీధర్, శ్రీకాంత్, ప్యాట మల్లేశం, చరణ్, వివేకవాణి, న్యూ గీతాంజలి విద్యాలయాల నిర్వాహకులు నాగయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నావల్గలో 55 మీటర్ల జెండా ప్రదర్శన....



జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

బషీరాబాద్ : మండలం నావల్గ గ్రామంలో జడ్పీహెచ్‌ఎస్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు 71వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం 55 మీటర్ల పొడవున్న జాతీయ జెండాను తయారుచేసి ప్రదర్శించారు. గ్రామంలోని ప్రధానవీధుల గుండా జాతీయ జెండాను ప్రదర్శించారు. మారుమూల గ్రామీణ ప్రాంతం కావడంతో గ్రామస్థులంతా ప్రత్యేకంగా తిలకించారు.

తలకిందులుగా త్రివర్ణ పతాకం

కొడంగల్ : 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దనంది గామ ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండాను తలకిందులుగా ఎగరవేశారు. జెండా పైకి ఎగిరిన తర్వాత పరిశీలించిన ఉపాధ్యాయులు పరిశీలించి తిరిగి జెండాను ఎగరవేశారు. జెండాను ఎగర వేయడంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్లక్ష్యంగా వ్యవహరించారని గ్రామస్థులు ఆరోపించారు. మండల పరిధిలో అన్ని ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించగా పెద్దనందిగామలో అపశృతి చోటు చేసుకుంది.



పెద్దనందిగామ పాఠశాలలో తలకిందులుగా ఎగరిన జెండా

శిలువతో ఎగిరిన జెండా

బీజేపీ నేత ఫిర్యాదు : కేసు నమోదు

పరిగి : జాతీయ జెండాకు అవమానం జరిగింది. స్థానికుల ఫిర్యాదుతో పోలీసులు కేసును నమోదు చేశారు. పరిగి పట్టణంలోని ఏసు నిలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం క్రైస్తవ మత శిలువ గుర్తుతో ఉన్న పైపుకు జాతీయ జెండాను ఎగురవేశారు. అయితే ఏసు నిలయంలో ఎగురవేసిన జెండాను మధ్యాహ్నం తర్వాత స్థానికులు శిలువ గుర్తుకు ఎగురవేసినట్లు గుర్తించి నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. ఆ తర్వాత బీజేపీ మండల అధ్యక్షుడు వేముల పెంటయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ కృష్ణ ఏసు నిలయాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. జాతీయ జెండాను శిలువతో ఎగురవేయడం జెండాను అవమానపరిచినట్లేనని ఎస్‌ఐ కృష్ణ తెలిపారు. ఏసు నిలయం ఇన్‌చార్జి ప్రభుదాస్‌తోపాటు, ఇతరులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రగతిభవన్‌కు భూమిపూజ

చేవెళ్ల రూరల్ : ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి నిధులతో అల్లావాడ గ్రామంలో ప్రగతి భవన్‌కు భూమిపూజ చేయడం జరిగిందని ఎంపీటీసీ యాలాల కావేరి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

30 మంది ఉత్తమ పోలీసులకు ప్రశంసాపత్రాలు

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన 30 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. రాష్ట్ర మంత్రి మహేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్, ఎస్పీ అన్నపూర్ణ చేతుల మీదుగా వారు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఎం.రామచంద్రుడు (ఎస్‌డీపీవో తాండూరు), ఎండీ అశ్వాక్ (ఎస్‌డీపీవో పరిగి), టి.స్వామి (ఎస్‌డీపీవో వికారాబాద్), ఎం.వెంకటరామయ్య (ఇన్‌స్పెక్టర్, తాండూరు), సీహెచ్ సైదిరెడ్డి (ఇన్‌స్పెక్టర్, తాండూరు రూరల్), బి.శ్రీనివాస్ (ఎస్‌బీఐ), డి.నాగేశ్వర్‌రావు (ఇన్‌స్పెక్టర్ డీసీఆర్‌బీ), ఏవీ రంగా (ఇన్‌స్పెక్టర్, మోమిన్‌పేట్ రూరల్), డి.నాగేశ్వర్‌రావు (ఇన్‌స్పెక్టర్, పరిగి), కెఎన్ క్రాంతికుమార్ (ఆర్‌ఐ, డీఏఆర్), ఎండీ ముజీబ్ ఉర్ రెహమాన్ (ఇన్‌స్పెక్టర్ డీటీసీ), జె.ఉపేందర్ రావు (ఇన్‌స్పెక్టర్, ధారూరు), బి.శివకుమార్ (సూపరింటెండెంట్, డీపీవో), ఎం.రేణుక (ఎస్‌ఐ, కరణ్‌కోట్), పి.నాగార్జున (ఎస్‌ఐ, తాండూరు), బి.ఆంజనేయులు (ఎస్‌ఐ, చెన్‌గోముల్), ఎం.సంతోష్ (ఎస్‌ఐ, ధారూరు), బి.ప్రశాంత్ (ఆర్‌ఎస్‌ఐ), కిషన్ (ఎస్‌ఐ, డీసీఆర్‌బీ), ఎం.వెంకట్‌రాంనాయక్ (రైల్వే ఎస్‌ఐ), జి.సాయప్ప (ఆర్‌పీసీ), ఎ.నవీన్‌కుమార్ (పీసీ, తాండూరు), జి.అనంతమ్మ (డబ్ల్యుపీసీ, తాండూరు), బి.గోపి (పీసీ, కొడంగల్), ఎస్.రాజూనాయక్ (పీసీ, కొడంగల్), ఎం.శ్రీరాములు (పీసీ, కొడంగల్), ప్రేమ్‌సింగ్ (హెచ్‌సీ, డీఏఆర్), దేవి (జూనియర్ అసిస్టెంట్), జి.రాజ్‌కుమార్ (పీసీ, ఎస్పీ సీసీ)లు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.



మోత్కుపల్లిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న లిక్కర్

బెల్టు షాపులపై పోలీసుల దాడి ఇద్దరిపై కేసు

కోట్‌పల్లి(బంట్వారం): బెల్టుషాపులపై పోలీసులు దాడిచేసి ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఈ సంఘటన కోట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ ఏడుకొండలు కథనం ప్రకారం... మండలపరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని సమాచారం అందడంతో సోమవారం రాత్రి దాడులు నిర్వహించారు. దీంతో లక్ష్మీనారాయణ, ప్రేమ్ కుమార్‌లు కిరాణా దుకాణాలలో అక్రమంగా మద్యం అమ్ముతూ పట్టుబడినట్లు ఎస్‌ఐ చెప్పారు. లక్ష్మీనారాయణ దగ్గర 9 బీరు బాటిళ్లు, 30 ఓసీ క్వార్టర్ సీసాలు, ప్రేమ్‌కుమార్ వద్ద 40 ఓసీ క్వార్టర్ బాటిళ్లు దొరికనట్లు తెలిపారు. వారిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. అక్రమంగా ఎక్కడైనా మద్యం అమ్మినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

ముంబాయిలో ముజాహిద్‌పూర్ కూలీ మృతి

కులకచర్ల : ముంబాయిలో ముజాహిద్‌పూర్‌కు చెందిన ఓ కూలి గుండెపోటుతో మృతి చెందాడు. మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామానికి చెందిన తుల్జారాం(42) స్థానికంగా ఉపాధి లేక భార్య రాధాభాయితో కలసి 3 నెలల క్రితం ముంబాయి వెళ్లాడు. అక్కడ కూలీ పనిచేసుకుంటూ జీవిస్తున్నారు. సోమవారం ఉదయం అతడికి గుండెపోటు రావడంతో మృతి చెందాడు. మంగళవారం అతడి స్వగ్రామమైన ముజాహిద్‌పూర్‌కు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడి కుటుంబాన్ని టీఆర్‌ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు కొప్పుల హరీశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి రూ.5వేలు అందజేశారు. ఏబీబీఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌నాయక్ మృతుడి కుటుంబాన్ని కలసి పరామర్శించారు. మృతుడికి ముగ్గురు పిల్లలు శరద్‌కుమార్, రాధిక, శివకుమార్ ఉన్నారు.అంత్యక్రియలో సర్పంచ్ తారా సునీత, టీఆర్‌ఎస్ నాయకులు రాజప్ప, నాగరాజు, పీరంపల్లి రాజు, తారా శ్రీనివాస్, పెంటయ్య, పుల్లింగ వెంకటేష్, అనంతయ్య పాల్గొన్నారు.



మృతుడి కుటుంబ సభ్యులను హరీశ్వర్‌రెడ్డి

ప్రైవేటు వాహనాల అద్దె దందా

అద్దెకు నడిపిస్తున్న సొంత కార్లు

ఏటా కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి

అనంతగిరి : ప్రైవేట్ వాహనాలు ట్యాక్సీలుగా నడుపుతుండటంతో ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండిపడుతోంది. సొంత నెంబర్ ప్లేట్ కలిగిన వాహనదారులు అడ్డాపై ఉంచి ట్యాక్సీ దందా నిర్వహిస్తున్నారు. జిల్లాలో ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు 4335 ఉండగా, ఆటోలు 27,795 ఉన్నాయి. అదేవిధంగా ప్రైవేట్ వాహనాలు కొత్తగా ఏర్పడిన వికారాబాద్ జిల్లా లెక్కల ప్రకారం 1705 ఉన్నాయి. ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో రిజిస్టరైన వాహనాలు వేల సంఖ్యలో ఉంటాయి. కాగా, సొంత నెంబర్ ప్లేట్ కలిగిన వాహనదారులను సగం అద్దెకు నడుపుతున్నారు. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ ప్రాంతాల్లో కలిపి వేలల్లోనే అద్దెకార్లు నడుస్తున్నాయి. అద్దె కార్లు నడపాలంటే ఎల్లో(పసుపురంగు) ప్లేట్ ఉండాలి. ఎల్లో ప్లేట్ కలిగిన వాహనాలే ట్యాక్సీలుగా పరిగణిస్తారు. సాధారణ ప్లేట్ కలిగిన వాహనాలను సొంతంగా వాడుకోవడం తప్ప ట్యాక్సీగా వాడకూడదు. వికారాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లాలంటే రోజుకు రూ.2 వేల నుంచి రూ.2,500 వరకు ఛార్జి చేస్తున్నారు. అదే తాండూర్, పరిగి ప్రాంతాల ఛార్జీలు మరోలా ఉంటాయి. సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే కిలోమీటరుకు రూ.8 నుంచి రూ. 12 వరకు ఛార్జీ వసూలు చేస్తున్నారు. ఇందులో ఇన్నోవా, టవేరా, ఇండికా, తూఫాన్, స్విఫ్ట్ కార్లు ట్యాక్సీలుగా నడుపుతున్నారు. యజమానులు అవసరం ఉన్నప్పుడు వాడుకుంటూ, అవసరం లేని సమయంలో అద్దెకు నడుపుతున్నారు. సొంత అవసరాల కోసం కొనుగోలు చేసిన వాహనాలను ట్యాక్సీ కింద అడ్డాల వద్ద నిలుపుతున్నారు. అంతేకాకుండా తెలిసిన వారికి ఫోన్ సమాచారంతో వాహనాలను అద్దెకు పంపిస్తున్నారు. కొంతమంది యజమానులు రెండు నుంచి అయిదు వాహనాల వరకు ట్యాక్సీ కింద నడుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇక స్కూల్ బస్సులను సెలవు దినాలలో అద్దెకు నడుపుతూ పాఠశాలల యజమానులు సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు తనిఖీలు నిర్వహించిన సమయంలో సొంత వాహనాలు, లేదా పాఠశాల బస్సులు అద్దెకు నడిపిస్తున్నట్లు గుర్తిస్తే సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానా వడ్డిస్తారు. సొంత వాహనాలను అడ్డా వద్ద నిలిపినా రవాణా శాఖ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సొంత వాహనాలను అద్దెకు నడిపిస్తే చర్యలు తీసుకోవాల్సిన రవాణా శాఖాధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో ఈ దందా యధేచ్ఛగా కొనసాగుతోంది. ఎల్లో ప్లేట్ కలిగిన వాహనాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. సొంత వాహనాలను అద్దెకు నడిపిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారు. కేవలం లారీలను మాత్రమే అధికారులు తనిఖీలు చేస్తూ నిబంధనలను అతిక్రమించే వాహనాలకు జరిమానా విధిస్తున్నారు. ఇదిలా ఉంటే, జిల్లాలో అనుమతి లేని మోటారు డ్రైవింగ్ స్కూళ్లు ఉన్నాయి. నిబంధనల మేరకు ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకుని మోటార్ డ్రైవింగ్ స్కూళ్లు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే కొందరు నిబంధనలకు నీళ్లొదులుతూ యధేచ్ఛగా కొనసాగిస్తుండడం గమనార్హం.



అడ్డాపై నిలిపిన ప్రైవేటు వాహనాలు

‘మీజిల్స్, రూబెల్లా టీకాను వేయించాలి’

షాబాద్ : మీజిల్స్, రూబెల్లా టీకాను పిల్లలకు తప్పకుండా వేయించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలియో మాదిరిగానే ప్రాణాంతకమైన మీజిల్స్, రూబెల్లా వ్యాధిని దేశం నుంచి పారదోలేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంఆర్ టీకాను ఆవిష్కరించిందన్నారు. షాబాద్ పీహెచ్‌సీ పరిధిలో 33 పాఠశాలల్లో 7340 మంది విద్యార్థులకు ఈ వ్యాక్సిన్ వేయనున్నట్లు ఆమె తెలిపారు.


పరిగిలో జెండా ఎగరవేస్తున్న ఎంపీపీ జ్యోతి


జెండా ఎగరవేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి భారతీదేవి

రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు



పరిగిలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యుడు హరీశ్వర్‌రెడ్డి

పరిగి: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం పరిగి పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై, విద్యా సంస్థలు, యువజన సంఘాలు, మహిళ మండళ్లు, కార్మిక సంఘాలు, వాహనదారుల సంఘం, ఆటో యూనియన్‌లు తదతర సంస్థలపై త్రివర్ణ పతకాలు రెపరెపలాడాయి. ఆయా విద్యా సంస్థలకు చెందిన విద్యార్థుల వెకువజామునవే ప్రభాత్‌బేరిని మోగించారు. మున్సిఫ్ కోర్టు, సబ్ జైల్‌లలో జూనియర్ సివిల్ జడ్జి భారతీదేవి, పరిగిలో ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, పల్లవి విద్యాసంస్థల కళాశాలల్లో మాజీ ఎమ్మెల్యే కె.హరీశ్వర్‌రెడ్డి, ఎస్‌డీపీవో ఆఫీస్‌లో డీఎస్పీ ఎండీ అస్పాక్, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ ఆర్.ఆంజనేయులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జ్యోతి, జడ్పీటీసీ చాంబర్ దగ్గర జడ్పీటీసీ ఎస్‌పి పద్మమ్మ, సుధీక్ష స్కూల్‌లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పి.చంద్రయ్య, ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ అబిద్‌అలీ, పీఎస్‌లో ఎస్‌ఐ కృష్ణ, పంచాయతీపై సర్పంచి విజయమాల, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ జి.చంద్రశేఖర్, విద్యుత్ కార్యాలయంలో ఏడీఈ రాంబాబు, వెహికిల్స్ ఓనర్స్ సంఘం దగ్గర, ఆర్టీఏ కార్యాలయంపై ఎంవీఐ రాంబాబు, ఆర్టీసి డిపోలో మేనేజర్ మోహన్‌రావు, వ్యవసాయ కార్యాలయంపై ఏడీఏ నాగేశ్‌కుమార్, పంచాయితీరాజ్ డిప్యూటీ కార్యాలయంలో డీఈ అంజయ్య, పాలకేంద్రంలో మేనేజర్ లింగారెడ్డి, ఆస్పత్రిలో డాక్టర్ చంద్రశేఖర్, సాంఘిక గురుకుల పాఠశాలలో రీజినల్ కో-ఆర్డినేటర్ భరత్ బాబు, ట్రావెల్స్ ఆఫీస్ దగ్గర మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఎస్.భాస్కర్, అమరవీరుల చౌరస్తాలో జేఏసీ అధ్యక్షుడు నాగేశ్వర్‌లతోపాటు, ఆయా కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. అలాగే పరిగి పట్టణంతోపాటు, మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ సారి గ్రామ కార్యదర్శులు, వివిధ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివిధ సంస్థలపై సంబంధిత ప్రతినిధులు జెండాలను ఎగురవేశారు. పట్టణంలోని పలు ప్రైవేట్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. స్వాంతత్ర్యదినోత్సవ వేడుకల్లో జడ్పీ కో-అప్షన్ సభ్యుడు మీర్‌మహమూద్‌అలీ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కులకచర్లలో...

కులకచర్ల: మండల పరిధిలో 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడులకలను ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండాలను ఎగురవేసి పలు కార్యక్రమాలను నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ అరుణరాజప్ప, సింగిల్‌విండోపై డీసీఎమ్మెస్ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్‌కమిటీపై చైర్మన్ సుధాకర్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయంపై తహశీల్దార్ శ్రీనివాస్ శంకర్, బీజేపీ కార్యాలయంపై జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాద్ రావు, విద్యావనరులపై ఎంఈవో అబీబ్‌అహ్మద్, వ్యవసాయ కార్యాలయంపై ఏవో పాండు, సెర్ప్ కార్యాలయంపై ఏపీఎం శోభ, బాలికల ఉన్నత పాఠశాలపై హెచ్‌ఎం వెంకటయ్య, బాలువర ఉన్నత పాఠశాలపై హెచ్‌ఎం అబీబ్‌అహ్మద్, ప్రాథమిక పాఠశాలపై హెచ్‌ఎం శ్రీనివాస్, కస్తూర్బాపై ప్రిన్సిపల్ దేవి, పోలీస్ స్టేషన్‌పై ఎస్‌ఐ చంద్రకాంత్, శ్రీనిధి పాఠశాలపై హెచ్‌ఎం గోవర్ధన్‌రెడ్డి జాతీయ జెండాలు ఎగురవేశారు.ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు.

ముజాహిద్‌పూర్‌లో...

ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాలలో 70 అడుగుల జాతీయ జెండాను విద్యార్థులు ర్యాలీగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో ఎన్‌సీసీ విద్యార్థులు పలు విన్యాస కార్యక్రమాలు నిర్వహించారు.

దోమలో..

దోమ: స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో త్రివార్ణ పతాకం ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయంపై తహశీల్దార్ అజీబ్‌ఉన్నీస, మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ వెంకటయ్య, మండల విద్యావనరుల కేంద్రంపై ఎంఈవో హరిశ్చందర్, వ్యవసాయ కార్యాలయంపై ఏవో స్వేతకుమారి, సెర్ప్ కార్యాలయంపై ఏపీఎం బందెయ్య, పోలీస్‌స్టేషన్‌పై ఎస్‌ఐ హరిప్రసాద్, పశువైద్య కార్యాలయంపై డాక్టర్ ఆనంద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై డాక్టర్ క్రిష్ణ, సొసైటీ కార్యాలయంపై చైర్మన్ సత్యనారాయణరెడ్డి, బీసీ, ఎస్సీ హాస్టల్లపై వార్డెన్‌లు చంద్రకళ, శంకర్ ఎస్బీఐ బ్యాంక్‌పై మేనేజర్ ఉషాకస్తురీ, ఆయా గ్రామ పంచాయతీలలో, అంగన్‌వాడీ, యువజన సంఘాలు , పాఠశాలలపై హెచ్‌ఎంలు ప్రజాప్రతినిధులు త్రివర్ణ జెండాలు ఎగురవేశారు.

పూడూరులో...

పూడూరు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పూడూరు మండల వ్యాప్తంగా గ్రామగ్రామాన, వాడవాడల ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ అమ్రాది భారతమ్మ, తహశీల్దార్ కార్యాలయంపై తహశీల్దార్ కిషన్, పీఏసీఎస్ కార్యాలయంపై చైర్మన్ నర్సింహారెడ్డి, మండల విద్యావనరుల కేంద్రంపై ఈవోపీఆర్డీ సిటి జయరాం, వ్యవసాయ కార్యాలయంపై ఏవో రామ్మోహన్‌రావు, సెర్ప్ కార్యాలయంపై మండల సమాఖ్య అధ్యక్షురాలు గాయత్రి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ బి.ఆంజనేయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై డాక్టర్ సాయికిరణ్, బీజేపీ మండల పార్టీ కార్యాలయంపై మండల అధ్యక్షుడు అనంతరాములు, బీసీ, ఎస్సీ వసతి గృహాల్లో వార్డెన్లు, ప్రసాద్, శ్రీనివాస్ పశువైద్యకేంద్రంలో డాక్టర్ సుజాత్ అలీ, ఈజీఎస్ కార్యాలయంపై ఏపీవో రాములు, పంచాయతీ కార్యాలయంపై సర్పంచ్ యాదమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెచ్‌ఎం శ్రీశైలం, కేజీబీవీపై ప్రిన్సిపల్ పాతిమా జెండా ఎగురవేశారు.


గౌరవ వందనం స్వీకరిస్తున్న రీజినల్ కో-ఆర్డినేటర్ భరత్‌బాబు


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అరుణరాజప్ప


కులకచర్ల బీజేపీ కార్యాలయంలో...


దోమ మండల పరిషత్‌లో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ

రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్కూల్‌గా 'ప్రతిభ'

పరిగి: హరితహరంలో ఉత్తమ స్కూల్‌గా ఎంపికైన ప్రతిభ స్కూల్‌కు రూ.2 లక్షల నగదును అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి పి.మహేందర్‌రెడ్డి చేతులమీదుగా పాఠశాల చైర్మన్ డాక్టర్ జగన్మోహన్ అందుకున్నారు.

'హరితహార'ంలో బెస్ట్ కులకచర్ల

కులకచర్ల: హరితహారంలో జిల్లా స్థాయిలో మండలానికి వచ్చిన గుర్తింపును మంగళవారం స్వాత్రంత్ర్య దినోత్సవ సందర్భంగా వికారాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఎంపీడీవో సురేష్‌బాబు ప్రశాంస పత్రాన్ని అందుకున్నారు. జిల్లాలోనే అత్యధికంగా హరితహారం కార్యక్రమంలో మండల పరిధిలో మొక్కలు నాటారు. మండలానికి గుర్తింపు రావడం పట్ల ఎంపీపీ అరుణ, జడ్పీటీసీ మంజుల, చైర్మన్ సుధాకర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

టీఎంయూలో చేరిన ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు

పరిగి: పరిగి ఆర్టీసి డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు టీఎంయూ డిపో కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో టీఎంయూలో చేరారు. వెంకటన్న, జిఎస్‌రెడ్డి, కె.బ్రహ్మయ్య, అంజిలయ్య, బందెయ్య తదితరులు చేరారు.

చదువులో రాణించేవారికి ప్రోత్సాహకాలు

కులకచర్ల: చదువులో రాణించే విద్యార్థులను ఆర్థికంగా ప్రోత్సాహించడం అభినందనీయమని ఎంపీపీ అరుణరాజప్ప, డీసీఎమ్మెఎస్ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి తెలిపారు. 2016-17 విద్యాసంవత్సరం పదవ తరగతిలో మండల టాపర్‌లు వెన్నెల,రాహుల్ కు రూ.10 వేలు అఖిలభారత బంజార సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రవిందర్‌నాయక్, కులకచర్ల బాలుర ఉన్నత పాఠశాలలో అధిక మార్కులు సాధించిన సంతోష్, భరత్, సంతోష్‌లకు రూ.15 వేలు మార్కెట్ కమిటీ డైరక్టర్ శ్రీనివాస్‌గుప్త స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఎంఈవో అబీబ్‌ఆహ్మద్, ఎంపీటీసీలు క్రిష్ణయ్యగౌడ్, హెచ్‌ఎం.రవీదంర్‌గౌడ్‌నాయకులు పాల్గొన్నారు.

బాలుడిని పాఠశాల్లో చేర్పించిన తహసీల్దార్


వెంకటేష్

కులకచర్ల: బడి మానిన విద్యార్థిని తహసీల్దార్ బడిలో చేర్పించారు. మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన చెంచు నర్సింలు కుమారుడు వెంకటేష్ గత సంవత్సరం గ్రామంలోని పాఠశాలలో 4వ,తరగతి వరకు చదివాడు. ఈ విద్యా సంవత్సరం బడికి వెల్లకుండా గ్రామంలో ఇతరుల దగ్గర పని చేస్తున్నాడు. బడి మానిన విషయాన్ని తెలసుకున్న తహశీల్దార్ శ్రీనివాస్ శంకర్ గ్రామానికి వెళ్లి విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి వెంకటేష్‌ను కులకచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాలలో 5వ, తరగతిలో చేర్పించాడు.

ఉత్తమ సర్పంచ్‌గా యాదవరెడ్డి

దోమ: మండల పరిధిలోని గూడూరు గ్రామ పంచాయతీలో వందశాతం మరుగు దొడ్లు నిర్మించిన సర్పంచ్ యాదవరెడ్డి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కేంద్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్‌గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

వర్షాలు కురవాలని జలాభిషేకం

దోమ: వర్షాలు కురవాలని మండల పరిధిలోని మైలారం హనుమాన్ దేవాలయంలోని శివలింగానికి గ్రామస్థులు మంగళవారం బిందెలతో నీళ్ల పోశారు.


జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ అమ్రాది భారతమ్మ


కంకల్ పాఠశాలలో ఎన్‌సీసీ పరేడ్

‘దరఖాస్తుల స్వీకరణకు గడువును పెంచాలి’

దౌల్తాబాద్: ప్రభుత్వం నిరుద్యోగులకు రాయితీపై అందించే ఎస్సీ కార్పోరేషన్ రుణాల కోసం గడువును పెంచాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మూతులరాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ కార్పోరేషన్ రుణాల దరఖాస్తుల కోసం ఆగస్టు 15 గడువు విధించడంతో వరుస సెలవులు ఉండటం అభ్యర్థులకు ఇబ్బందులను కలిగిస్తుందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి దరఖాస్తుల గడువు తేదిని పొడగించాలని పేర్కొన్నారు. అదే విధంగా బీసీ, ఎస్టీ, మైనార్టీ కార్పోరేషన్ రుణాలను విడుదల చేయాలన్నారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం


బొంరాస్‌పేట్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


కొడంగల్‌లో పోలీస్‌స్టేషన్ ఎదుట జెండా ఎగరవేస్తున్న సీఐ శంకర్


దౌల్తాబాద్ స్టేషన్‌లో ఎస్సై చంద్రశేఖర్


కొడంగల్‌లో జెండాకు వందనం సమర్పిస్తున్న ఎంపీపీ, అధికారులు


కొడంగల్‌లో తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండా ఎగరేస్తున్న తహసీల్దార్

కొడంగల్: 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నియోజకవర్గంలోని అన్ని మండల గ్రామాల్లో త్రివర్ణ పతకాలను ఎగరవేసి వేడుకలను నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ దయాకర్‌రెడ్డి, ఎమ్మార్వో కార్యాలయం ముందు ఎంఈవో వెంకట్రామ్‌రెడ్డి, ఐసీడీఎస్‌లో సీడీపీవో జయరాంనాయక్, గ్రామ పంచాయతీలో సర్పంచ్ వెంకట్‌రెడ్డిదేశ్‌ముఖ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ శంకర్ త్రివర్ణ పతకాలను ఆవిష్కరించారు. స్థానిక మున్సిఫ్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తి సాయికుమార్ జెండా ఎగరవేయగా ఎంఐఎం పార్టీ కార్యాలయం ముందు పార్టీ తాలూకా అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ జాతీయ జెండాను ఎగరవేశారు. పట్టణంలోని నవీన ఆదర్శ, అక్షర, సిద్ధార్థ తదితర పాఠశాలల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణలతో ఆకట్టుకున్నారు. లాహోటి విద్యా సంస్థల్లో చైర్మెన్ పూనంచంద్ లాహోటి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ దయాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, నాయకులు భాస్కర్, ఎస్‌ఎం.గౌసన్, కృష్ణంరాజు, ఎస్‌బీ.గుల్షన్, చంద్రప్ప, ఎన్.ప్రశాంత్, ఎండీ.యూసుఫ్, బషీర్, సోమశేఖర్, ఎన్.రాజు, కరెంట్‌రాములు, కిష్టయ్య, రమేశ్‌బాబు, జీ.రాంరెడ్డి, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు త్రీవర్ణ పతకాన్ని ఎగరవేశారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు గౌతమ్‌రాజ్, శ్రీకాంత్, శ్వేత, ప్రతాప్‌చౌహాన్, వీణ, ల్యాబ్ టెక్నిషియన్ బసప్ప పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్‌లో..

బొంరాస్‌పేట్: బొంరాస్‌పేట్ ఎంపీడీవో కార్యాలయంపై ఎంపీపీ మంగమ్మ, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ రాజేందర్ రెడ్డి, ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారి రవీంద్ర యాదవ్, మండల విద్యావనరుల కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్‌పేట్‌లో ఎంఈవో రాంరెడ్డి త్రీవర్ణ పతకాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ కవిత జెండాను ఎగరవేశారు. పాఠశాల చిన్నారులు మండల కేంద్రం బొంరాస్‌పేట్‌లో ప్రభాత్‌భేరి నిర్వహించి అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలపై మువ్వన్నెల జెండాలను ఎగరవేశారు.

కొడంగల్‌రూరల్‌లో..

మండల పరిధిలోని హస్నాబాద్, రుద్రారం, అంగడిరైచూర్, అన్నారం, టేకుల్‌కోడ్ తదితర గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గ్రామ పంచాయతీల్లో జెండాలను ఆవిష్కరించారు. హస్నాబాద్ గాంధీ చౌక్‌లో జడ్పీ మాజీ వైస్ చైర్మెన్ కృష్ణ జెండాను ఎగరవేశారు. రుద్రారంలో సర్పంచ్ దామోదర్‌రెడ్డి, టేకుల్‌కోడ్‌లో సర్పంచ్ మొగులమ్మ, అన్నారంలో సర్పంచ్ సత్యనారాయణరెడ్డి తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

దౌల్తాబాద్‌లో..

దౌల్తాబాద్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సూర్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నర్సింగ్‌బాన్ సింగ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై చంద్రశేఖర్, వివిధ గ్రామాల్లో పంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఎగరవేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు.


ప్రోత్సాహకాలు అందిస్తున్న న్యాయమూర్తి సాయికుమార్


బొంరాస్‌పేట్ ప్రభుత్వాసుపత్రిలో జెండా ఆవిష్కరిస్తున్న వైద్యులు


కొడంగల్‌లో ఎమ్మెల్యే ఇంటి ఎదుట టీడీపీ నాయకులు..


విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు


ఎంఐఎం పార్టీ కార్యాలయం ఎదుట జెండా ఎగరేస్తున్న ఎస్‌బీ.గుల్షన్

బొంరాస్‌పేట్‌కు దక్కిన పతకాలు

బొంరాస్‌పేట్: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మండలానికి 3 విభాగాల్లో అవార్డులు వచ్చాయి. మంగళవారం జిల్లా కేంద్రంలో రవాణా శాఖ మంత్రి పి.మహేందర్ రెడ్డి, కలెక్టర్ దివ్య చేతుల మీదుగా అవార్డులను స్వీకరించారు. ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగిగా తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి అవార్డు తీసుకున్నారు. 100 శాతం మరుగుదొడ్లను నిర్మించిన గ్రామంగా నాగిరెడ్డిపల్లి గ్రామం ఎంపిక కావడంతో ఉత్తమ గ్రామ పంచాయతీగా కలెక్టర్ చేతుల మీదుగా సర్పంచ్ బాబయ్య అవార్డును స్వీకరించారు. దీంతో పాటు జిల్లాలోనే బొంరాస్‌పేట్‌కు అత్యధిక గొర్రె యూనిట్లను పొందడంతో సంఘం అధ్యక్షుడు రామకృష్ణయాదవ్‌కు అవార్డు దక్కింది. బొంరాస్‌పేట్‌లో కురుమ గొల్ల యాదవ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ గ్రామానికి చెందిన 74 మంది కురుమ గొల్ల యాదవులకు 64 యూనిట్లకు గొర్రెలను తీసుకురావడంతో అవార్డును దక్కించుకున్నారు. ఒకే సారి మూడు విభాగాల్లో మండలానికి అవార్డులు రావడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

చైనా వస్తువులను బహిష్కరించాలి : జడ్పీటీసీ

బొంరాస్‌పేట్: ప్రస్తుత సమాజంలో దేశానికి ప్రధానమైన శత్రువు చైనా కావడంతో చైనా వస్తువులను బహిష్కరించి తగిన గుణపాఠం చెప్పాలని జడ్పీటీసీ జ్యోతి పిలుపునిచ్చారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా బొంరాస్‌పేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో వచ్చే లాభాలతో చైనా భారతదేశంపై యుద్ధానికి కాలు దువ్వుతుందన్నారు. స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో విదేశి వస్తువుల బహిష్కరణ ఎలా జరిగిందో మనం అలాగే చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో హరినందన్‌రావు, ఎంఈవో రాంరెడ్డి, సర్పంచ్ కవిత, కో అప్షన్ సభ్యుడు సయ్యద్‌మునిరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్పీటీసీ జ్యోతిరాజేశ్‌రెడ్డి



మండల కేంద్రంలో ఉపాధ్యాయుడిగా సేవలు అందించిన రుద్రారం గ్రామానికి చెందిన స్వర్గీయ గోపాల్‌రెడ్డి స్మారకర్థం ఆయన కుమారులు నగదు బహుమతిని అందించారు. మంగళవారం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఆయన కుమారులు సంగమేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి వారి తల్లి వెంకటమ్మ చేతుల మీదుగా పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులను అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జ్యోతి, ఎంపీడీవో హరినందన్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంరెడ్డి, సర్పంచ్ కవిత పాల్గొన్నారు. -బొంరాస్‌పేట్

సలీంపూర్‌లో బీజేపీ బూత్ కమిటీలు

దౌల్తాబాద్: మండల పరిధిలోని సురయిపల్లి గ్రామ పంచాయతీలో గలసలీంపూర్‌లో బీజేపీ బూత్ కమిటీలను మంగళవారం ఎన్నుకున్నట్లు బీజేపీ రాష్ట్ర కిసాన్‌మోర్చా అధికార ప్రతినిధి కూర వెంకటయ్య తెలిపారు. ఆ గ్రామ అధ్యక్షుడు రొయ్యలనారాయణ ఆధ్వర్యంలో బూత్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బూత్ కమిటీ అధ్యక్షుడిగా బంగారప్పతో పాటు 18 మందిని గౌరవ సభ్యులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ గ్రామాల్లో బూత్ కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శాంతినగర్ కాలనీలో 11వ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ప్లేట్లు, పలకలను అందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మునీర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు శాంతబాయి, పార్వతిదేవి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. -కొడంగల్‌రూరల్


చిన్నారులకు ప్లేట్లను అందిస్తున్న వార్డు సభ్యులు

హిందు ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా గోవిందరాజ్‌గౌడ్

ధారూరు: మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో మంగళవారం గ్రామస్తులంతా సమావేశమై హిందు ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా జి.గోవిందరాజ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా భావనరుషి, లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి శ్రీనివాస్, కోశాధికారిగా అవుసుపల్లి అంజయ్య, సహాయ కార్యదర్శిగా ఎం.రమేష్, కార్యవర్గ సభ్యులుగా బాబురావు, అంజయ్య, శివయ్య, కె.రమేష్, ఎల్.అశోక్, ఎం.రవీందర్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు. సలహాదారులుగా శెట్టి శివానందం, వి.మోహన్ రెడ్డి, చాకలి నర్సిములు, చిన్నయ్యగౌడ్, ఓటరి చెన్నయ్య, మల్లేషం గౌడ్‌లను నియమించారు.

ఘనంగా జాతీయ జెండా పండుగ


వందనం చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరావు

వికారాబాద్ అర్బన్: పట్టణ ప్రజలు మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వాడ వాడల్లో జాతీయ పతాకాలను ఎగుర వేశారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన పలువురు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, సేవలను ఈ సందర్భంగా అందరూ స్మరించుకున్నారు. గాంధీ పార్కుతో పాటు తన క్యాంప్ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే బి.సంజీవరావు వివిధ చోట్ల జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ జెండాలు ఎగురవేశారు. కోర్టు భవనాల ఆవరణలో జిల్లా అదనపు న్యాయమూర్తి కోల రంగారావు, జిల్లా పోలీసు కేంద్ర కార్యాలయం ఆవరణలో ఎస్పీ అన్నపూర్ణ, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో విశ్వనాథం జాతీయ పతాకాలు ఎగుర వేశారు. మునిసిపల్ కార్యాలయం ఆవరణలో మునిసిపల్ చైర్మన్ వి.సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయం ఎదుట ఆ సంస్థ కార్యదర్శి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదుట చైర్మన్ ఎస్.రాంచంద్రారెడ్డి, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి, మండల తహసీల్దారు కార్యాలయం ఎదుట తహసీల్దార్ చిన్నప్పలనాయుడు, ఏడీఏ కార్యాలయం ఎదుట ఏడీఏ దివ్యజ్యోతి, ఎస్‌డీపీవో కార్యాలయంపైన డీఎస్పీ టి.స్వామి, ఎంఆర్సీ ఎదుట ఎంఈవో బాబూసింగ్, శివారెడ్డిపేట పీఏసీఎస్ సొసైటీ కార్యాలయం వద్ద చైర్మెన్ ఎన్.కిషన్‌నాయక్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. వివిధ ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల ఎదుట ఆయా కార్యాలయాల అధికారులు, బాధ్యులు జాతీయజెండాలు ఎగురవేశారు. వివిధ పాఠశాలలు, కళాశాలల్లో కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, బ్యాంకుల్లో మేనేజర్లు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. దేశాన్ని ముందుకు నడిపిది యువకులేనని మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా భృంగీ ఇంటర్‌నేషనల్ స్కూల్ ఆఫ్ ఇక్సిలెన్స్‌లో జాతీయ జెండాను ఎగుర వేతశారు.

టీడీపీ ఆధ్వర్యంలో .....

71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను స్థానిక టీడీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు సుభాష్‌యాదవ్ జెండాను ఎగురవేసి జెండాకు వందనం చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి సుభాష్ యాదవ్, పాండు, మండల అధ్యక్షుడు దివాకర్, పట్టణ అధ్యక్షుడు ఈశ్వర్, నాయకులు జనార్దన్, ఉమాశేఖర్, మనోహర్, నర్సిములు పాల్గొన్నారు.

ఆలంపల్లిలో....

ఆలంపల్లి 3వ వార్డులో స్థానిక కౌన్సిలర్ సత్యమ్మ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఉదయం జాతీయ జెండాను ఎగురవేసి జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శుభప్రదపటేల్, నాయకులు సురేష్, తిమ్మని శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


వ్యవసాయ శాఖ కార్యాలయంలో..

మోమిన్‌పేటలో..

మోమిన్‌పేట: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆయా గ్రామాలలో జాతీయ జెండాలను ఘనంగా ఆవిష్కరించారు. సభలు, సమావేశాలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిఖితారెడ్డి, ఎంపీడీవో శైలజారెడ్డి, తహసీల్దార్ షహదబేగంతో పాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, పలు పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో మండలానికి చెందిన ముగ్గురు


మోమిన్‌పేటలో..

ప్రభుత్వాధికారులు ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు ఉత్తమ అవార్డులను రాష్ట్ర మంత్రి మహేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ దివ్య చేతుల మీదుగా అందుకున్నారు. మోమిన్‌పేట సీఐ ఏవి.రంగకు అయిదవ సారి ఉత్తమ పోలీస్ అధికారిగా మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. ఎన్‌టీవో అధికారి గణేష్, మండల వైద్యాధికారి జ్యోతిలకు మొదటిసారి అవార్డులను అందుకున్నారు.

బంట్వారంలో..

బంట్వారం: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శేఖర్


విద్యార్థినీల సాంస్కృతిక ప్రదర్శన


విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ సుజాత, ఎంఈవో చంద్రప్ప, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరళ, సర్పంచ్ చంద్రకళ, బీసీ హాస్టల్‌లో వార్డెన్ మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, గ్రంథాలయ పాలకుడు యాదగిరి, పశువైద్యాధికారి డాక్టర్ ఉష, జడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్‌గా పని చేస్తున్న వెంకటేశ్వర్లు జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. దీంతో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆయనను మంత్రి మహేందర్‌రెడ్డి, కలెక్టర్ దివ్య చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.


ధారూరు మార్కెట్ యార్డులో

ఉత్తమ జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్‌గా మండల కేంద్రానికి చెందిన రమేష్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

కోట్‌పల్లిలో......

మండల కేంద్రంతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బుచ్చయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఏడుకొండలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ బుజ్జమ్మ, గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ నిర్మల, ఆయా గ్రామాలలో సర్పంచులు జెండాలను ఆవిష్కరించారు.


మర్పల్లిలో..

ధారూరులో..

ధారూరు: మండలంలో అన్ని గ్రామాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గాయత్రి, మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ ఉమాపార్వతి, గ్రామ పంచాయతీపై సర్పంచ్ లక్ష్మి, సొసైటీ కార్యాలయంపై వైస్ చైర్మన్ .వేణుపాల్‌రెడ్డి, మార్కెట్ కార్యాలయంపై చైర్మన్ రాజునాయక్, వ్యవసాయ కార్యాలయంపై ఏవో పావని, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంపై సెక్షన్ ఆఫీసర్ సుమన్ జాతీయ జెండాలను ఎగురవేసారు. అన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, యువజన సంఘాల సభ్యులు జాతీయ జెండాలను ఎగురవేసారు. జిల్లా స్థాయి హరితమిత్ర అవార్డును ధారూరు అటవీశాఖ బీట్ ఆఫీసర్ రాజేందర్‌రెడ్డి అందుకున్నారు. వరుసగా మూడు సంవత్సరాలు బీట్ ఆఫీసర్ అవార్డులను అందుకున్నారు. హరితహారంలో మొక్కల పెంపకం, అడవుల సంరక్షణలో బాగా పనిచేసినందుకు ఈ అవార్డులు దక్కాయి. కాగా ధారూరు సర్కిల్ సీఐ ఉపేందర్, ఎస్ఐ సంతోష్, ఈజీఎస్ ఏపీవో శ్రీను, జైదుపల్లి గ్రామ సర్పంచ్ సంతోషలకు అవార్డులను మంత్రి మహేందర్‌రెడ్డి అందజేశారు. మండల కేంద్రంలోని పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మహేష్‌కు సర్పంచ్ లక్ష్మి రూ.2100 నగదును మంగళవారం అందజేశారు. ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు రూ.500 నగదును అందజేసి అభినందించారు.

మర్పల్లిలో..

మర్పల్లి: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ సుమిత్రమ్మ, వ్యవసాయ కార్యాలయంపై ఏవో వసంత, పంచాయతీపై సర్పంచ్ పాండునాయక్, పోలీస్‌స్టేషన్‌పై ఎఎస్ఐ తుల్జారాం, సొసైటీ బ్యాంకుపై డీసీసీబీ ప్రభాకర్‌గుప్తలు, అంబేద్కర్ విగ్రహం వద్ద అధ్యక్షుడు రతన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై అధ్యక్షుడు ప్రభాకర్‌లు జెండాలు ఎగురవేసారు.

నవాబుపేటలో..

నవాబుపేట: 71వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంగళవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంపై ఎంపీపీ పాండురంగారెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యాదయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రవికుమార్, పీఏసీఎస్‌లో చైర్మన్ మాణిక్‌రెడ్డి, పంచాయతీ ఎదుట సర్పంచ్ జంగయ్య, బీసీ హాస్టల్ ముందు వార్డెన్ కిష్టయ్య, ఎస్సీ హాస్టల్ ముందు రాజేష్, మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ, ప్రభుత్వ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.


పంచలింగాల్‌లో..

ఒకే ఒక్క టీకా.. ఆరోగ్యవంతమైన జీవితానికి పునాది

రేపటి నుంచి 'మీజిల్స్ రూబెల్లా' వ్యాక్సిన్ పంపిణీ

పాఠశాలలు , అంగన్‌వాడీ కేంద్రాల్లో వ్యాక్సిన్ వేసేందుకు ఏర్పాట్లు

9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు వ్యాక్సినేషన్‌కు ఏర్పాట్లు పూర్తి

వికారాబాద్ (ఫీచర్స్) : చిన్నారులకు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కల్పించేందుకు, ప్రధానంగా తట్టు వ్యాధి కారణంగా తలెత్తే సమస్యల నివారణకు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుహెచ్‌వో) కొత్తగా ప్రవేశపెట్టిన మీజిల్స్ రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సినేషన్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా గురువారం నుంచి ప్రారంభం కానుంది. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వరకు వయసు గల బాల, బాలికలందరికీ ఎంఆర్ టీకాను వేసేందుకై వైద్య, ఆరోగ్య శాఖ అవసరమైన చర్యలు చేపట్టింది. ఇందుకోసం అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వ్యాక్సినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఏఎన్‌ఎంలు, ఇతర వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పీహెచ్‌సీలు, సబ్ సెంటర్ల పరిధిలో ఉండే ప్రభుత్వ , ప్రైవేటు విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరికీ వ్యాక్సిన్ వేసేందుకు తగు ఏర్పాట్లను పూర్తి చేశారు. రేపటి నుంచి ప్రారంభయ్యే ఈ కార్యక్రమం నెల రోజులపాటు కొనసాగనుంది.

ఒకే ఒక్క టీకాతో సంపూర్ణ బాలారోగ్య రక్ష..

మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ అమ్మతల్లి, తట్టు, కంటి చూపు మందగించడం, చెవుడు, గుండె జబ్బుల వంటి అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. చాలా రకాల ధీర్ఘకాలిక వ్యాధులు దరిచేరకుండా కాపాడుతుంది. ఈ కారణంగానే ఈ వ్యాక్సిన్‌ను పల్స్ పోలియో తరహాలో ప్రత్యేకంగా వ్యాక్సినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి పంపిణీ చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

నెల రోజుల పాటు పంపిణీ..

మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ పంపిణీకై వికారాబాద్ జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, గురుకులాలు, అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, మదర్సాల్లో విద్యనభ్యసిస్తున్న పిల్లల వివరాలను సంబంధిత అధికారులు ఇప్పటికే సేకరించారు. అన్ని చోట్లా కలిపి వ్యాక్సిన్ వేయాల్సిన చిన్నారులు సుమారుగా 3.50 లక్షల వరకు ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆగస్ట్ 17వ తేదీన ప్రారంభమయ్యే ఈ టీకా పంపిణీ కార్యక్రమం నెల రోజుల పాటు (బుధ, శనివారాలు మినహా) సాగనుంది. ఆ తర్వాత కూడా విడతల వారీగా ఈ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది.

ఎంఆర్ టీకా వల్ల ప్రయోజనాలు......

- ఒక్కసారి ఈ వ్యాక్సిన్ తీసుకుంటే జీవితకాలం పని చేస్తుంది.
- పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.
- తట్టు, అమ్మవారు, కంటి చూపు మందగించడం, చెవుడు, గుండె జబ్బులకు చెక్ పెట్టవచ్చు.
- పుట్టబోయే బిడ్డలకు కడుపులో వచ్చే వ్యాధుల నుండి రక్షణ.
- తక్కువ నెలలతో పుట్టడం, గ్రహణ మొర్రి వంటి సమస్యలు రావు.

సద్వినియోగం చేసుకోవాలి

- దశరథ్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి



మీజిల్స్ రూబెల్లా టీకాను ప్రైవేటుగా వేయించాలంటే రూ.1000 నుండి 1500 వరకు ఖర్చవుతోంది. సామాన్య, మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు ఇది భారంగా మారినందున ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేసేందుకు సమాయత్తమైంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. గురువారంతో ప్రారంభమై నెల రోజులపాటు గ్రామాల్లో పిల్లలందరికీ ఈ టీకా వేసేందుకు చర్యలు చేపట్టాం. 9 నెలల నుండి 15 ఏళ్ల వయసు గల బాలలందరికీ ఈ టీకాను తప్పనిసరిగా వేయించాలి.

సీఎం చేతుల మీదుగా ప్రోత్సాహక అవార్డు అందుకున్న

డీఆర్‌డీవో జాన్సన్

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి పీడబ్ల్యూ జాన్సన్ సీఎం కేసీఆర్ చేతుల మీదుగా రాష్ట్ర ప్రోత్సాహక అవార్డు అందుకున్నారు. మంగళవారం గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన సీఎం కేసీఆర్ చేతుల మీదుగా కాంస్య పతకం, రెండు లక్షల చెక్కు, ప్రశంసాపత్రం, అదనపు ఇంక్రిమెంట్ లెటర్ అందుకున్నారు. ఈ వివరాలను సర్వీసు రిజిష్టర్‌లో అప్రిసియేషన్‌ను నమోదు చేయనున్నారు. అంకిత భావం, విధి నిర్వహణ, లక్ష్యాల సాధనలో కనబరిచిన ప్రగతి, అంకిత భావం ఆధారంగా గ్రూప్-1 అధికారుల విభాగంలో డీఆర్‌డీవో జాన్సన్‌ను ఇన్సెంటివ్ కమిటీ ఎంపిక చేసిన విషయం తెలిసిందే. వికారాబాద్ జిల్లా నుంచి జాన్సన్ ఒక్కరే రాష్ట్ర ప్రోత్సాహక అవార్డుకు ఎంపికయ్యారు.

సమగ్రాభివృద్ధి దిశగా అడుగులు

పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి మహేందర్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో జిల్లా సమగ్రాభివృద్ధికి అందరం పునరంకితం కావాలని రవాణా శాఖా మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య సాధనలో ఎనలేని త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుకోవడమే కాకుండా వారు చూపిన త్యాగనిరతి, ధైర్య, శక్తి, సామర్థ్యాలను స్ఫూర్తిగా తీసుకుని సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు సాగుదామన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో సమకూరే సంపద ఇక్కడ పేదరిక నిర్మూలనకు ఉపయోగపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా రాష్ట్రంలో రూ.40 వేల కోట్లతో 35 సంక్షేమ పథకాలుఅమలవుతున్నాయని అన్నారు. వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో సమగ్రాభివృద్ధి సాధించే దిశగా వికారాబాద్ జిల్లా ముందుకు తీసుకువెళుతున్నామని చెప్పారు. రుణమాఫీ పథకం కింద 1,44,537 మంది రైతుల ఖాతాల్లో రూ.517.50 కోట్లు జమ చేయడం జరిగిందని, ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 4,036 క్వింటాళ్ల సబ్సిడీ విత్తనాలను రైతులకు సరఫరా చేసినట్లు తెలిపారు. రైతు ఆత్మహత్యలను నివారించేందుకు రూ.12.46 లక్షలతో జిల్లాలో కిసాన్ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 1,00,817 మంది లబ్ధిదారులకు ఆసరా ఫించన్లు, 4,280 మంది ఒంటరి మహిళలకు వెయ్యి రూపాయల జీవన భృతి చెల్లించడం జరుగుతోందని తెలిపారు. మాతాశిశు సంరక్షణ కోసం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్లను ఇప్పటి వరకు జిల్లాలో 1,060 మంది పేద మహిళలకు అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలో 1,41,684 మంది మహిళా సభ్యులతో 14,485 పొదుపు సంఘాలు కొనసాగుతుండగా, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 605 పొదుపు సంఘాలకు రూ.20 కోట్లు వడ్డీ లేని రుణాలను అందించినట్లు తెలిపారు. ఎంజీఎన్‌ఆర్ఈజీఎస్ కింద ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.70.20 కోట్లు ఖర్చు చేసి 46.83 లక్షల పనిరోజులను కూలీలకు కల్పించి రాష్ట్రంలో ఐదో స్థానంలో జిల్లా నిలిచిందని గుర్తు చేశారు. ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం కింద జిల్లాలో 1207 చెరువుల పునరుద్ధరణ చేపట్టాలనే లక్ష్యం నిర్ధేశించుకోగా ఇప్పటి వరకు 323 చెరువులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మిషన్‌భగీరథ పథకం కింద రూ.1187 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, రూ.620 కోట్లతో ఇప్పటి వరకు 1534 కిలోమీటర్ల పైపులైను వేసే పనులు పూర్తయ్యాయని చెప్పారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈఏడాది జిల్లాలో 1.25 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయిస్తే, 95 నర్సరీల్లో 1.40 కోట్ల మొక్కలు పెంచడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో 54 కాలనీల్లో 1960 రెండు పడకల ఇళ్ల నిర్మాణానికి రూ.98.78 కోట్లు మంజూరు చేశామని, అంతర్గత రోడ్లు, మురుగుకాలువల నిర్మాణానికి రూ.18.50 కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. టీఎస్ ఐపాస్ కింద 90 పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు 194 అనుమతుల కోసం దరఖాస్తులు రాగా, వివిధ శాఖల ద్వారా 33 అనుమతులు వచ్చాయని చెప్పారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 3,274 మంది లబ్ధిదారులకు రూ.16.74 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. జిల్లాలో గుడుంబా తయారు, అమ్మకాలు మానేసిన 168 మందికి జీవనోపాధి కల్పించేందుకు డైరీఫామ్, కిరాణ దుకాణాలు, గొర్రెలు, మేకల పెంపకం వంటి స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికీ రెండు లక్షల వంతున ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని చెప్పారు. జిల్లాలో కొత్తగా 36 ప్రాథమిక పాఠశాలల్లో 1వ తరగతిలో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించగా, కోట్‌పల్లిలో కొత్తగా కేజీబీవీ పాఠశాల ప్రారంభించామన్నారు. కేజీబీవీల్లో కనీస సౌకర్యాల కల్పన, మరమ్మతుల కోసం రూ.1.05 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు 6,639 మంది రైతుల నుంచి 24,520 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లాలో చిరుధాన్యాలైన కొర్రలు, జొన్నలతో పిల్లలకు అధిక స్థాయి పోషకాలు అందించాలనే లక్ష్యంతో పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలో 45 అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనంతో పాటు పాలు, కొర్రకిచిడి, జొన్న ఉప్మా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో 93 సంఘాల ద్వారా 24.75 లక్షల చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. గత ఏడాది రైతులకు రూ.29.37 కోట్లతో 5,820 వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చామన్నారు. రూ.40.15 కోట్లతో 45 గ్రామాలకు బీటీ రోడ్లు వేశామని, వివిధ పథకాల కింద రూ.745.11 కోట్లతో 91 రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం పనులు చేపట్టామని తెలిపారు. జిల్లాలో 134 గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మించేందుకు రూ.17.42 కోట్లు మంజూరు చేశామన్నారు. 21 షెడ్యూల్డ్ కులాల పాఠశాల వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించామని, బీసీలకు ఏడు కళాశాల వసతి గృహాలు మంజూరయ్యాయని చెప్పారు. జిల్లాలో కొత్తగా నాలుగు బీసీ, మూడు మైనార్టీ గురుకుల పాఠశాలలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. శాంతిభద్రతల నిర్వహణలో జిల్లా పోలీసు యంత్రాంగం పనితీరు భేషుగ్గా ఉందని ప్రశంసించారు. జిల్లాను పగతిపథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దివ్య , ఎస్పీ అన్నపూర్ణ, జేసీ సురేష్ పొద్దార్, సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎంఎల్‌సీ పి.నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బి.సంజీవరావు, టి.రాంమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, డీఆర్‌వో సంధ్యారాణి, ఆర్డీవో విశ్వనాథం, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా, డివిజన్, మండల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు





వేడుకల్లో మంత్రి, కలెక్టర్, జేసీ, ఎస్పీ ఎమ్మెల్యేలు

గౌరవ వందనం స్వీకరించిన మంత్రి ...

జాతీయ పతాకావిష్కరణ అనంతరం మంత్రి మహేందర్‌రెడ్డి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్ గ్రౌండ్స్‌లో సాయుధ దళ పోలీసులు, వివిధ పాఠశాలల విద్యార్థుల నుంచి మంత్రి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్ఐ క్రాంతికుమార్ నేతృత్వంలోని సాయుధ పోలీసు దళం కవాతు అందరిని ఆకట్టుకుంది. జడ్పీ బాలుర, ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ కేడెట్లు, సెయింట్ జూడ్స్, కొత్తగడి టీఎస్ డబ్ల్యుఆర్ఎస్ (బాలికలు),శివారెడ్డిపేట టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (బాలురు), మైనార్టీ బాలికలు, బాలుర గురుకుల పాఠశాలలు, పూడూరు మోడల్ స్కూల్, శివారెడ్డిపేట జడ్పీ ఉన్నత, న్యూనాగార్జున హైస్కూల్, బీసీ గురకుల పాఠశాలల విద్యార్థులు చేసిన కవాతు అందరినీ ఎంతగానో అలరించింది.

ఆకట్టుకున్న శకటాలు...

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, కేసీఆర్ ఆరోగ్య రక్ష, మిషన్ భగీరథ, అటవీ, అగ్నిమాపక, 108 శాఖ రూపొందించిన శకటాలు అందరినీ అలరించాయి. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, గుడుంబా విక్రయాలు మానేసిన వారికి ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక చేయూతను వివరిస్తూ రూపొందించిన శకటంతో పాటు ఆరోగ్య తెలంగాణ, కేసీఆర్ కిట్, 'మీజిల్స్ రూబెల్లా' వ్యాక్సిన్ ప్రాధాన్యతను వివరిస్తూ వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన శకటం, జిల్లా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం శాఖ రూపొందించిన మిషన్ భగీరథ శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బోనాల పండుగ విశిష్టతను తెలియజేస్తూ సంగంలక్ష్మీబాయి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన ప్రదర్శన అందరి ప్రశంసలను అందుకుంది. బండివెల్కిచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు, సిద్ధార్థ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థుల ప్రదర్శనలతో పాటు చక్‌దే చక్‌దే ఇండియా అంటూ కొత్తగడి టీఎస్‌డబ్ల్యుఆర్ఎస్ విద్యార్థినులు, జయహో అంటూ వికారాబాద్ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు, ఘల్లు.. ఘల్లున అంటూ న్యూనాగార్జున హైస్కూల్ విద్యార్థినులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆహూతులను ఆలరించాయి. శివారెడ్డిపేట విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్, యోగ విన్యాసాలు, వికారాబాద్ జడ్పీ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ కేడెట్లు, ధేశభక్తి ప్రదర్శనలు అందరి అభినందనలు పొందాయి.

అవార్డుల పంపిణీ.....

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హరితమిత్ర అవార్డులకు ఎంపికైన మర్పల్లి మార్కెట్ కమిటీకి రూ. 2 లక్షలు, పరిగి ప్రతిభ స్కూల్‌కు రూ. 2 లక్షలు, ధారూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి కె.రాజేందర్‌రెడ్డికి లక్ష రూపాయల నగదు పురస్కారాలను మంత్రి మహేందర్‌రెడ్డి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గొర్రెల అభివృద్ధి పథకంలో లక్ష్యాల సాధనలో ముందున్న బొంరాస్‌పేట్, కిష్టాపూర్, నవాల్గ, కొత్తూరులకు ప్రోత్సాహక అవార్డులు అందించారు. బుద్దారం, పిల్లిగుండ్ల ప్రాథమిక పాఠశాలలు, నస్కల్, రాస్నం జడ్పీ ఉన్నత పాఠశాలలకు మంత్రిస్వచ్ఛభారత్ అవార్డులను అందజేశారు. కొత్తగడి విద్యార్థిని కె.కీర్తన ప్రోత్సాహక అవార్డు అందుకుంది.

ప్రదర్శనశాలలను సందర్శించిన మంత్రి...

జిల్లా గ్రామీణాభివృద్ధి, అటవీ, వైద్య ఆరోగ్యం, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలు అమలుచేస్తున్న పథకాలు, సాధించిన ప్రగతి గురించి తెలియజేసే ఫోటోలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా గుడుంబా తయారీ, విక్రయాలు మానేసిన పలువురికి ఆర్థిక చేయూత కల్పించే గొర్రెలు, గేదెల యూనిట్లు, వికలాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

- ● జాతీయ జెండాను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం మహమూద్ అలీ
- ● వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): జిల్లాలోని గచ్చిబౌలి స్టేడియంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ఈ వేడుకలకు డిప్యూటీ సీఎం మహమూద్ అలీ హాజరై ఉదయం 10 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు తెలంగాణ హరితహారం ర్యాలీని నిర్వహించారు. అనంతరం పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. గ్రామీణాభివృద్ధి, ఎస్సీ కార్పొరేషన్, గ్రామీణ నీటి సరఫరా, అగ్నిమాపక, పశుసంవర్ధక శాఖ, మెడికల్ అండ్ హెల్త్ శాఖ శకటాలను ప్రదర్శించారు. వైద్యులు రుబెల్లా టీకా విశిష్టతను వివరించారు. ప్రభుత్వాసుపత్రుల్లోనే గర్భిణులకు అందించే సేవలు, కేసీఆర్ కిట్, అమ్మఒడి ప్రాముఖ్యతను ప్రదర్శన ద్వారా తెలియజేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ నిర్వహించిన శకటం ద్వారా మిషన్ భగీరథ పరుగులు, ఇంటింటికీ నీటి సరఫరా విధానాన్ని తెలియజేసే విధంగా వివరించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా కురుమ, గొల్ల యాదవులకు 75 శాతం సబ్సిడీ ద్వారా అందిస్తున్న గొర్రెల పథకం విశిష్టతను ప్రదర్శన ద్వారా వివరించారు. గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో హోం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అభికా ఏర్పాటు చేసిన బ్యాగులను (పత్తితో చేసిన బ్యాగులు) ప్రదర్శించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జీవనియంత్రణ ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యోదులకు పూలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు (1806 సంఘాలకు రూ.40.56 కోట్లు) డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందజేశారు. హరిత మిత్ర అవార్డులతో పాటు స్వచ్ఛ విద్యాలయాలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మెరిట్ సర్టిఫికెట్ పంపిణీ చేశారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను డిప్యూటీ ఎసీఎంతో పాటు జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ సందీప్ శాండీల్యా అందజేశారు. శ్రీనిధి బ్యాంకు ద్వారా ఐదు మంది విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. గచ్చిబౌలితో పాటు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, పోలీస్టేషన్లు, ఐసీడీఎస్, మండల పరిషత్, పీఆర్, ఆర్‌డబ్ల్యుఎస్, తహసీల్దారు, కోర్టు, బ్యాంకులు, ఆసుపత్రులు, సహకారం సంఘాలు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద మువ్వెన్నల జెండాను అవిష్కరించారు. నియోజకవర్గ కేంద్రాల్లో స్థానిక ఎమ్మెల్యేలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ముందుగా ఎల్బీనగర్‌లోని బహదూర్‌గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 'మేర దేశ్క తిరంగ్ ఆయే' అనే సాంగ్‌పై డ్యాన్స్ చేశారు. అలాగే హైదర్‌షాకోట్‌లోని ఎస్ఎంపీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 'మనదేశం.. మన భారత దేశం' అనే సాంగ్‌పై ప్రదర్శన నిర్వహించారు. అలాగే బడంగ్‌పేటలోని శ్రీగాయత్రీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 'వందేమాతరం' అనే సాంగ్‌పై డ్యాన్ చేశారు. వనస్థలిపురంలోని నాగార్జున ఉన్నత పాటశాల విద్యార్థులు 'హీస్ దేశ్‌హై వీర్ జవనోఖ' అనే పాటపై డ్యాన్స్ చేశారు. చివరగా శంకర్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన తెలంగాణ బోనాల ప్రదర్శన, డ్యాన్స్ అక్కడున్నవారిని ఆకట్టుకున్నాయి. తెలంగాణలోని సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఎల్లమ్మ, మల్లమ్మ, పోచమ్మ, దుర్గమ్మ, మైసమ్మలకు బోనాల సమర్పన, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులను డిప్యూటీ సీఎంతో పాటు కలెక్టర్ రఘునందన్‌రావు అభినందించారు. అనంతరం బహుమతులను ప్రధానం చేశారు.

వికలాంగ విద్యార్థులకు మూడు చక్రాల వాహనాల పంపిణీ

వికలాంగుల శాఖ ఆధ్వర్యంలో 9 మంది వికలాంగ విద్యార్థులకు మూడు చక్రాల వాహనాలను డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు, పోలీసు కమిషనర్ సందీప్ శాండీల్య, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. చెంపాపేట్‌కు చెందిన ఎస్. లక్ష్మీ, సరూర్‌నగర్‌లోని భగత్‌సింగ్ నగర్‌కు చెందిన యు. మల్లయ్య, చెంపాపేట్‌కు చెందిన ఎండీ రక్మోద్దీన్, మహేశ్వరం మండలం మక్తకంచ తాండాకు చెందిన ఆర్. శంకర్, ఇబ్రహీంపట్నం పరిధిలోని పటేల్‌గూడకు చెందిన కె. సునిత మూడు చక్రాల వాహనాలను పొందారు. అలాగే కొత్తూరు మండలం కడిచర్లకు చెందిన పి. శేఖర్, బొంరాస్‌పేట మండలం ఎంకపల్లికి చెందిన జి. రమేష్, సరూర్‌నగర్ పరిధిలోని చంపాపేట్‌కు చెందిన జి. నాగేశ్, చంపాపేట్‌కు చెందిన డి. శ్రవంతికి మూడు చక్రాల వాహనాలను అందజేశారు.

ఎస్సీ కార్పొరేషన్ కింద వాహనాలు, రుణాలు..

ఎస్సీ కార్పోరేషన్ కింద లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు. కొందుర్గు మండలం వెంకియాల్‌కు చెందిన టి. రామక్రిష్ణ, పికప్ వ్యాన్, అలాగే శ్రీ ఘనాపూర్‌కు చెందిన రమేష్‌కు కార్ టాక్సీ అందజేశారు. అదే విధంగా మొయినాబాద్ మండలం బాకారం గ్రామానికి చెందిన శ్రీగిరి శ్రీనివాస్‌కు సెంట్రింగ్ అండ్ రూఫ్ మేకింగ్ యూనిట్‌ను అందజేశారు. రాజేంద్రనగర్ శివరాంపల్లి జాగీర్‌కు చెందిన మధ్యల స్వర్ణ, శారీ బిజినెస్ చేసుకునేందుకు రూ. 2 లక్షల రుణాన్ని అందజేశారు. శేరిలింగంపల్లికి చెందిన మద్దూరు సుధాకర్‌కు మినీ సూపర్ బజార్ ఏర్పాటు కోసం రూ. 5 లక్షల రుణాన్ని అందించారు. శేరిలింగపల్లిలోని చందానగర్‌కు చెందిన కె. సుధారాణికి క్లాత్ అండ్ రెడిమెడ్ గార్మెంట్స్ బిజినెస్ కోసం రూ. 2 లక్షల రుణాన్ని అందించారు. కొందుర్గు మండలం రేగడి చిలకమర్రికి చెందిన పి. జంయ్యకు డేయిరీ ఏర్పాటు కోసం రూ. 4 లక్షల రుణాన్ని అందించారు. అదే విధంగా మొయినాబాద్ మండలం బాకారం జాగీర్‌కు చెందిన ఈ స్వరూపకు బుక్స్ అండ్ స్టేషనరీ ఏర్పాటుకు రూ. 2 లక్షలు, కె. నర్సిహకు డేయిరీ ఏర్పాటు కోసం రూ. లక్షల రూపాయల రుణాన్ని డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు, పోలీసు కమిషనర్ సందీప్ శాండీల్య, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అందజేశారు.

గుడుంబా మానేసిన కుటుంబాలకు..

గుడుంబా తయారీ మానేసిన ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం రూ. 2లక్షల ఆర్థిక సహాయాన్ని అందించింది. అందులో భాగంగా గిరిజనాభివృద్ధి శాఖ ద్వారా లబ్ధిదారులకు వాహనాలను పంపిణీ చేయటం జరిగింది. ఆమనగల్లు మండలం పులిగోనిపల్లికి చెందిన బి. శంకర్‌కు ట్రాక్టర్‌ను అందజేశారు. తలకొండపల్లి గ్రామానికి చెందిన ఎస్ కలమ్మకు కారు టాక్సీని అందించారు. అదే విధంగా రాజేంద్రనగర్ మండలం కిస్మత్‌పూర్‌కు చెందిన ఎం. శ్రీనివాస్‌నాయక్ జీరాక్స్ మిషన్, రాజేంద్రనగర్ మండలం గగన్‌పహాడ్‌కు చెందిన ఎస్ దేవికి విస్తరాకుల యంత్రాన్ని అందజేశారు. రాజేంద్రగనర్ మండలం అత్తాపూర్‌కు చెందిన అంబీబాయికి టైలరింగ్ కోసం కుట్టుమిషన్లనుఅందజేశారు.

మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ఆటోలు..

మైనార్టీ కార్పోరేషన్ ద్వారా లబ్ధిదారులకు ఆటోలను పంపిణీ చేశారు. అన్వర్, అక్బర్, ఖాజాపాష, శఫీ, గౌస్, జాఫర్, ఐహెచ్‌జీ ఖాన్‌కు డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ రఘునందన్‌రావు, పోలీసు కమీషనర్ సందీప్ శాండీల్య, చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి ఆందజేశారు.

సీఎం చేతుల మీదుగా

విశ్వనాథ్ గుప్తాకు పురస్కారం

ఇబ్రహీంపట్నం: విద్యారంగంలో ఉత్తమ సేవలందించినందుకుగాను ఇబ్రహీంపట్నం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.విశ్వనాథ్‌గుప్త 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. గోల్కొండ కోటపై జరిగిన ఈ వేడుకల్లో ఆయనకు ఈ పురస్కారం ప్రదానం చేశారు. ఈ పురస్కారం కింద మూడు లక్షల రూపాయల చెక్కు, సిల్వర్ మెడల్, అధికారిక కమాండేషన్ అందజేశారు. సర్వీస్ బుక్కులో ఈ పురస్కారం తీసుకున్నట్లు నమోదు చేయడమేగాక ఒక సంవత్సరం ఇంక్రిమెంటు ఇస్తారు. గ్రూప్-2 కేటగిరీ రాష్ట్ర స్థాయి ఉద్యోగుల్లో ఆయనకు ఈ పురస్కారం లభించింది. ప్రధానోపాధ్యాయుడిగా ఆయన విద్యార్థులకు అందించిన సేవలు, విధి నిర్వహణలో నిబద్ధతే ఈ పురస్కారం రావడానికి కారణమైంది. అంతేగాక దాతల సహకారంతో పాఠశాలను అన్నిరకాలుగా అభివద్ధి చేయడానికి తగు చొరవ చూపడమేగాక కార్పోరేట్ స్థాయిలో దీనిని తీర్చిదిద్దారు. పాఠశాలలో పచ్చదనం పెంచారు. కిచెన్ షెడ్డు నిర్మాణం, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీల ఏర్పాటు, నీటి శుద్ధి యంత్రంతో స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని మరింత బాధ్యతతో ముందకు పోతానని అన్నారు. తనకు ఈ పురస్కారం రావడానికి తనతో పాటు పనిచేస్తున్న ఉపాధ్యాయుల కృషి కూడా ఉందని అన్నారు.

వివిధ రంగాల్లో పురస్కారాలందుకున్నది వీరే..

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ రఘునందన్‌రావు, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండీల్య, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. జిల్లాలో 147 మంది పురస్కారాలు అందుకున్నారు. ఇద్దరు ఉద్యోగులు తెలంగాణ ప్రోత్సాహక అవార్డులను అందుకున్నారు. కొత్తూరు మండలం కొడిచర్ల గ్రామ రెవెన్యూ అధికారి సయ్యద్ అప్సర్ అలీతో పాటు డీఆర్‌డీవో పీడీ ప్రశాంత్‌కుమార్ తెలంగాణ ప్రోత్సాహక అవార్డులను అందుకున్నారు. సీపీవో శర్మ, టీఎస్‌డబ్ల్యుఈఐడీసీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వీరుపాక్ష ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు.

రెవెన్యూ శాఖలో..

మధుకర్‌రెడ్డి, హరిప్రియ, స్వర్ణలత, లలిత, జి. సురేష్‌కుమార్, కె. వెంకట్‌రెడ్డి, ఆర్‌పీ జ్యోతి, వి. లావణ్య, బి. చందర్‌రావు, కె. రాములు, ఎండీ నయిమోద్దీన్, ఎ. శ్రీను, ఆర్. శ్రీనివాస్, కె. సుబ్రమణ్యం, కె. కీర్తిసాగర్, ఎంఏ ఖయీం, విజయకుమార్, ఎ. వరున్, అర్చన రమేష్, మల్లేష్, యాదగిరిరెడ్డి, మహాలక్ష్మి, ఇంద్రసేనారెడ్డి, పి. నర్సింహ్మా, మహిపాల్‌రెడ్డి, కె. కామేశ్వరి, నరేష్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

సైబరాబాద్ పోలీస్ పరిధిలో..

గంగాధర్, బాల్‌రాజ్, వెంకట్‌రెడ్డి, జి. విజయ్‌కుమార్, ఎస్ క్రిష్ణ, శ్రీశైలం, చెన్నయ్యగౌడ్, లవకుమార్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, యు. నరేష్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

రాచకొండ పరిధిలో..

ఎస్. లింగయ్య, కాశీవిశ్వనాథ్, కె. జగనాథ్‌రెడ్డి, ఎంఏ గౌస్ మొయినోద్దీన్, డి. దిలీప్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వి. శివరాజ్, ఎండీ ఖాజా సంయోద్దీన్, హర్ష్యవర్ధన్‌రెడ్డి, టీవీవీ సత్యనారాయణ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

అగ్నిమాపక శాఖలో..

ఎస్. పద్మయ్య, డి. భాస్కర్, ఎ. యాదగిరి, ఆర్. ధనాంజల్, ఎ. శివకుమార్, ఎన్. రవీందర్‌రెడ్డి, వై. రమేష్, పి. మల్లయ్య, రామక్రిష్ణారెడ్డి, ఎం. హన్మంతరావు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో..

జయలక్ష్మి, కె. ధనలక్ష్మి, విజయ్‌కుమార్, వీజేఆర్‌కే ప్రసాద్, కె. శివశంకర్, రఘు, డి. జ్ఞానేశ్వర్, సత్యానందం, ఎండీ సత్తార్, పి. ఈశ్వర్, సబేర్ అలీ, బి. జగన్‌మోహన్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

పశుసంవర్ధ, వ్యవసాయ, హార్టికల్చర్, మార్కెటింగ్ శాఖలో..

పశుసంవర్ధక శాఖలో డాక్టర్ శ్రవణ్‌కుమార్, వ్యసాయ శాకలో ఈ.. దీన, కె. కోటేశ్వర్‌రెడ్డి, మార్కెటింగ్‌శాఖలో ఎం. వెంకటయ్య హార్టికల్చర్‌లో శ్రీనివాస్, కనకలక్ష్మి ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

బీసీ సంక్షేమ, సీఈవో జిల్లా పరిషత్, సివిల్ సప్లయ్‌లో..

బీసీ సంక్షేమ శాఖలోజె. సూర్య ప్రసాద్, రాయల్‌గౌడ్, సీఈవో జిల్లా పరిషత్‌లో ఎ.అనీల్‌కుమార్, సవిల్ సప్లయ్‌లో జి. నాగలక్ష్మి, కోఆపరేషన్‌లో కె. శ్రీనివాసులు, కె. చంద్రశేఖర్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

సెంట్రల్ బ్యాంకు, ఎడ్యుకేషన్, ఎండోమెంట్ శాఖలో..

సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్‌లో ఎం. అనురాధ, ఎడ్యుకేషన్‌లో ఎస్ లింగానందం, ఎండోమెంట్‌లో డి. మధుబాబు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

గ్రౌండ్ వాటర్, జీవీకే, ఇండస్ట్రీస్, ఐఅండ్ పీఆర్ శాఖలో

గ్రౌండ్ వాటర్ విభాగంలో ఎం. రమేష్, సంధ్యారాణి, జీవీకే ఈఎంఆర్ఐలో భరత్ తేజావత్, మహేశ్వర్ కొడిపే, ఇండస్ట్రీస్‌లో శ్రీనివాసులు, ఎం. గంగయ్య, శ్రీకాంత్‌రెడ్డి, ఐఅండ్ పీఆర్‌లో ఎంఏ రషీద్, ఎండీ జైద్దీన్ పత్రాలను అందుకున్నారు.

పంచాయతీరాజ్, పింఛన్లు, ప్లానింగ్, బిల్డింగ్స్ డిపార్టు మెంట్‌లో..

పంచాయతీ రాజ్‌శాఖలో పి. కవిత, బి. శ్రీనివాస్‌రెడ్డి, డి. చిరంజీవచారి, సత్యప్రసాద్, భారతి, పింఛన్‌లో సయ్యద్ యూనూస్, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో జి సుధాకర్, వి. అశోక్‌రెడ్డి, ఎ. శీనయ్య, బిల్డింగ్ డిపార్ట్‌మెంట్‌లో కె. అమృత, ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

గ్రామీణాభివృద్ధి శాఖలో..

నర్సింగ్ నాయక్, శివశంకర్‌రెడ్డి, ఎం. యాదగిరి, ప్రభాకర్, జి. నర్సింమ్మ, పి. వెంకటయ్య, పి. వీరయ్య, యాదగిరి, యాదయ్య, సోమశేఖర్‌రెడ్డి, సదామోహన్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

వివిధ శాఖలో..

సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలో ఎ. శశికుమాంర్, ఎండీ అఫ్జల్, సీఐఎల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో ఆర్. రామక్రిష్ణ, బి. శ్రీనివాస్, ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ వసంతలక్ష్మిదేవి, జి. ఝాన్సీలక్ష్మిదేవి, వాణి ప్రసన్న, గిరిజన శాఖలో ఎన్. సుభాన్, యు. వెంకటేశ్, అసిస్టెంట్ రీజనల్ కండక్టర్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, కె. శ్రీనివాస శర్మ, శంషాబాద్ సబ్‌రిజిస్ట్రార్ ఎంఏ నయీమ్, ఎస్ఏ ఆర్‌వో. అనిల్‌కుమార్, రవాణా శాఖలో వి. సురేందర్‌రెడ్డి, ఉపాసని, జయక్రిష్ణసింగ్, సర్వేయర్ భాగ్యలక్ష్మి, శిశుసంక్షేమ శాఖలో జి. రమ, నిర్మల, పీవి రమేష్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

కరన్‌కోట్: తాండూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. శిశు గృహంలో విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రొంపల్లి సంతోష్‌కుమార్, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి నరేష్, ఉపాధ్యక్షుడు కట్కం హరీష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు



మంబాపూర్ పాఠశాలలో..



ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో..



తాండూరు మున్సిఫ్ కోర్టు ఆవరణలో..



యాలాల జడ్పీహెచ్‌ఎస్‌లో..



తాండూరులోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద..



కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన



బషీరాబాద్ పంచాయతీ కార్యాలయం ఎదుట



శివాజీచౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో

తాండూరు: తాండూరు సబ్ డివిజన్‌లో సోమవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థుల విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. పెద్దేముల్, యాలాల, బషీరాబాద్, తాండూరు మండలాలతోపాటు పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలు, కార్యాలయాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 71వ స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చే సిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సునితా సంపత్ మాట్లాడుతూ దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి ఎదిగి దేశ సేవ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ సంతోష్‌కుమార్, ఎంపీపీ లక్ష్మమ్మ, వైస్‌చైర్మన్ ఆసిఫ్, కౌన్సిలర్లు జుబేర్‌లాలా, సరిత, తహసీల్దార్ రాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనంతయ్య పాల్గొన్నారు. కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు మేరా భారత్ మహాన్ అంటూ దేశ పటం ఆకారంలో ఇచ్చిన ప్రదర్శన, నృత్యం సభికులను ఆకట్టుకుంది. సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు నిర్వహించిన కవాతు, మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్‌లు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పలు పాఠశాలల్లో, జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు దేశభక్తిని చాటాయి. మున్సిఫ్ కోర్టు ఆవరణలో ఇన్‌చార్జీ మెజిస్ట్రేట్ కవిత, సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాములు, జిల్లా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ భాగ్యశేఖర్‌గౌడ్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ మాధవరెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజేందర్‌రెడ్డి, ఆర్టీసీలో డీఎం కృష్ణమూర్తి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రాంచంద్రుడు, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సునితాసంపత్, జెండాలను ఆవిష్కరించారు.

తాండూరు మండలంలో..

తాండూరురూరల్: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ లక్ష్మమ్మ, ఎస్టీవో కార్యాలయం వద్ద ఏస్టీవో శ్రీధర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడీఏ కార్యాలయం వద్ద ఏడీఏ సచీన్‌దత్, పశుసంవర్ధకశాఖ ఏడీ కార్యాలయం ఎదుట ఏడి ప్రభురాజ్, విద్యాధికారి కార్యాలయం ఎదుట ఎంఈవో వెంకటయ్యాగౌడ్, చైల్డ్‌లైన్ కార్యాలయం వద్ద జడ్పీటీసీ రవీందర్‌గౌడ్, మహిళ సంక్షేమ కార్యాలయం వద్ద సీడీపీవో వెంకటలక్ష్మి, కరన్‌కోట్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సైదిరెడ్డి, ఇండియా, పెన్నా, సీసీఐ సిమెంటు కర్మాగారాల వద్ద సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుభాష్‌చంద్రబోస్, జనరల్ మేనేజర్లు జెండా ఆవిష్కరించారు. జినుగుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతోపాటు 5వ తరగతి విద్యార్థికి రూ.6500ల నగదును మాజీ ఎంపీపీ రాంలింగారెడ్డి పంపిణీ చేశారు. తాండూరు సబ్ డివిజన్‌కు చెందిన పలువురు అధికారులు వికారాబాద్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసా పత్రాలను అందుకున్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయానికి చెందిన బి.వీరేశం, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మప్పలు మంత్రి మహేందర్‌రెడ్డి, కలెక్టర్ దివ్య, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

యాలాలలో..

యాలాల: మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సాయన్నగౌడ్, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్‌ఐ వెంకటేశ్వర్‌గౌడ్, పీహెచ్‌సీ ఎదుట వైద్యాధికారి సైదులు, పీఏసీఎస్ ఎదుట చైర్మన్ సిద్రాల శ్రీనివాస్, ఎంఈవో కార్యలయం వద్ద ఎంఈవో సుధాకర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ కార్యాలయం ఎదుట మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్డ్, కాంగ్రెస్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అక్బర్ బాబా, బీజేపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు రామ్యానాయక్, టీడీపీ కార్యాలయం ఎదుట టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు.

పెద్దేముల్‌లో..

పెద్దేముల్: మండలంలో స్వాత్రంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఊరూర, వాడవాడల్లో మువ్వన్నెల జెండా రె పరెపలాండి. మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ తులసీరాం, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ వాణిశ్రీ, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ వెంకటశ్రీను జెండా ఆవిష్కరించారు. పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేశారు.

బషీరాబాద్‌లో...

బషీరాబాద్: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ వెంకటయ్య , ఎమ్మార్సీ భవనం ఎదుట ఎంఈవో నర్సింగ్ రావు, పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్‌ఐ షర్ఫొద్దీన్, పీఏసీఎస్ భవనం ఎదుట చైర్మన్ అనంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట చైర్‌పర్సన్ కళావతి, పీహెచ్‌సీ ఎదుట వైద్యులు అరవింద్‌కుమార్‌జీ, నావల్గ పీహెచ్‌సీ ఎదుట ప్రసాద్ జెండాలను ఆవిష్కరించారు. జడ్పీహెచ్‌ఎస్ జూనియర్ అసిస్టెంట్ హమిద్ మంత్రి మహేందర్ రెడ్డి, కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ జూనియర్ అసిస్టెంట్‌గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

మెరిట్ విద్యార్థులకు బహుమతుల ప్రదానం

బషీరాబాద్: రోటరీ క్లబ్ సికింద్రాబాద్ వెస్ట్ ఆధ్వర్యంలో బషీరాబాద్ మండలం గొటిగఖుర్దు, నావల్గ, జీవన్గి గ్రామాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి మెరిట్ సాధించిన విద్యార్థులకు మంగళవారం బహుమతులను ప్రధానం చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ వెస్ట్ క్లబ్ అధ్యక్షుడు సురేన్ పోసురి, క్లబ్ కోశాధికారి దివాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆర్‌పీ.భగవాన్, సవిత, కమల్‌జైన్, వర్షజైన్, చైతన్య హాజరై విద్యార్థులకు టైటాన్ వాచ్‌లు, డిక్షనరీలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో నర్సింగ్‌రావు, ప్రధానోపాధ్యాయులు హీర్యానాయక్, ఉపాధ్యాయులు విఠల్‌గౌడ్, సుజాత పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు

తాండూరు: కృష్ణవేణి టాలెంట్ స్కూల్ బాయ్స్ క్యాంపస్‌లో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కృష్ణుడు, గోపిక వేషాధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. కళాశాల యాజమాన్య ప్రతినిధి విష్ణువర్దన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలి'

యాలాల: విద్యార్థులు బాల్య దశ నుంచే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని, ఇందుకు అవసరమైన విధంగా ఉపాధ్యాయులు బోధించాలని ఎంపీపీ సాయన్న గౌడ్ సూచించారు. మంగళవారం హైదరాబాద్-తాండూరు రోడ్డు మార్గంలోని రాజీవ్ గృహకల్ప సమీపంలో తెలంగాణ మైనారిటీ పాఠశాలల్లో రోబోటిక్-శాస్త్ర సాంకేతిక అనే అంశంపై నిర్వహించిన సెమినార్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు సైన్స్‌పై పట్టు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శంకర్, ప్రిన్సిపాల్ మజర్, వార్డెన్ జిలాని, వైస్ ప్రిన్సిపాల్ అమ్జద్, సైన్స్ ఉపాధ్యాయుడు ఎండి.వికార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


జెండా వందనం స్వీకరిస్తున్న మంత్రి


నృత్యాలు చేస్తున్న విద్యార్థులు


పోలీసుల గౌరవ వందనం


విద్యార్థుల ప్రదర్శన


కార్యక్రమాలను తిలకిస్తున్న ఆహూతులు




విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన


స్వాతంత్ర్య సమరయోధుడిని సన్మానిస్తున్న మంత్రి


విద్యార్థుల ప్రదర్శన


వేడుకలను సందర్శిస్తున్న మంత్రి, కలెక్టర్

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

జిల్లాలో పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ఈ వేడుకలకు రాష్ట్ర రవాణా శాఖా మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పలు రకాల శటాలను ప్రదర్శించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధులకు పూలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను మంత్రితోపాటు కలెక్టర్ దివ్య దేవరాజన్, ఎస్పీ అన్నపూర్ణ, అందజేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


అభివృద్ధి పథకాలపై శకటం


లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న మంత్రి


విద్యార్థుల నృత్యాలు

గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు



ఎంపీ కవిత, తదితరులు





జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్‌పీ సింగ్



జెండా ఊంఛా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా
F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C
అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.


Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
16 1 18 20 14 15 18   3 18 5 1 20 15 18
P A R T N E R   C R E A T O R
-1 +1 -2 +1 -3 +1 -4   -1 +1 -2 +1 -3 +1 -4
O B P U K F N   B S C B Q P N
15 2 16 21 11 6 14   2 19 3 2 17 16 4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:
1 2 3 4 5 6   6 4 2 1 3 5
C O U S I N   N S O C U I
1 2 3 4 5 6   6 4 2 1 3 5
R E A S O N   N S E R A O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRP గా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
19 13 9 12 5   12 1 21 7 8
S M I L E   L A U G H
+1 +2 +3 +4 +5   +1 +2 +3 +4 +5
T O L P J   M C X K M
20 15 12 16 10   13 3 24 11 13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:
9 3 5   2 9 7
I C E   B I G
-1 -2 -3   -1 -2 -3
H A B   A G D
8 1 2   1 7 4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
20 1 2 12 5   3 8 1 9 18
T A B L E   C H A I R
+1 +3 +5 +7+9   +1 +3 +5 +7+9
U D G S N   D K F P A
21 4 7 19 14   4 11 6 16 27
గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : -------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: $11^2 + 11 = 121 + 11 = 132$ అలాగే $14^2 + 14 = 196 + 14 = 210$

3. **20:44:: 35: ---------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం $5^3 - 5 = 125 - 5 = 120$ అలాగే $8^3 - 8 = 512 - 8 = 504$

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ---------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే
L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ---------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - **స్పోర్ట్స్ ట్రైనీల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయుల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడిబిఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో బ్రిటిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం


16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్పించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటలలోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?


కొమ్ము సుందర్‌రాజు

ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభలు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు పరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

			25) డి	34) ఎ	43) ఎ
1) ఎ	9) డి	17) బి	26) డి	35) బి	44) సి
2) సి	10) బి	18) బి	27) సి	36) సి	45) ఎ
3) సి	11) సి	19) డి	28) డి	37) డి	46) బి
4) డి	12) డి	20) సి	29) ఎ	38) ఎ	47) బి
5) ఎ	13) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) డి
6) బి	14) సి	22) బి	31) సి	40) సి	49) డి
7) సి	15) బి	23) సి	32) ఎ	41) డి	50) ఎ
8) ఎ	16) ఎ	24) ఎ	33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంత మంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..

'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!



చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND FOR FUN CAME CAN CAR AND ARE TOO WHAT

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan


చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రాంబాబు : !!!!!!!!

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు

SUPERHIT.. నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00

PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20

INOX M.P. Mall - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC CINEMAS కరీంనగర్ - 11.15,7.40,10.25

S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:

జగదాంబ - ఘట్‌కేసర్ శ్రీప్రేమ - తుక్కుగూడ

కృష్ణ సినిమా - నాగారం సెలక్ట్ - మచ్చబొల్లారం

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15
PVR CINEMAS INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20
PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45
PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30
PVR CINEMAS FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40
INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15
INOX M.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00
BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
ASIAN SPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30
ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40
ASIAN RADHIKA MOVIEPLEX 10.50,1.35,7.30,10.40
ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20
Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20
MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00
ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35
GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30
SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40
SD CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM
SVC CINEMAS **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి **సాయిపూజ** - సూరారం
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ **లక్ష్మి** 70 ఎ/సి - శంషాబాద్

అక్రమాలకు కళ్లెం..


రేషన్ షాపుల్లో విజయవంతగా ఈ-పాస్ అమలు
బయోమెట్రిక్ ద్వారా సరుకులు పంపిణి
బియ్యం పంపిణీలో అవకతవకలకు అడ్డుకట్ట

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్ : రంగారెడ్డి జిల్లాలో ప్రజాపంపిణీ వ్యవస్థ పటిష్ఠ పరిచేందుకు ప్రభుత్వం ఈ-పాస్ విధానాన్ని అమలు చేసింది. ఈ విధానంతో డీలర్ల అక్రమాలక్ చెక్ పడింది. జిల్లాలో జూలై నుంచి ఈ-పాస్ విధానం విజయవంతంగా అమలవుతోంది. అందుబాటులో ఉన్న 3జీ మెబైల్ నెట్‌వర్క్ సిమ్ కార్డులను రేషన్ డీలర్లకు అందజేశారు. ప్రజాపంపిణీ వ్యవస్థ సర్వర్‌కు అనుసంధానంగా ఉండే 3జీ మొబైల్ నెట్‌వర్క్ సిమ్‌కార్డులను డీలర్లకు అందజేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ సర్వర్‌కు అనుసంధానంగా ఉండే 3జీ సిమ్ ద్వారా బయోమెట్రిక్ (ఈ-పాస్) యంత్రం పనిచేస్తుంది. ఇక ఈ-పాస్ యంత్రాన్ని ఎలక్ట్రానిక్ తూకాన్ని యంత్రాలకు అనుసంధానం చేశారు. దీంతో బయోమెట్రిక్ ఈ-పాస్ యంత్రంతో వినియోగదారుల వేలిముద్రలు తీసుకొని రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్నారు. అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే కచ్చితమైన కొలతలతో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారు. రేషన్‌కార్డు దారుడు, లేదా ఆ కుటుంబంలోని లబ్ధిదారుల వేలి ముద్రలు ఉంటేనే సరుకుల పంపిణీ జరుగుతున్నది. దీంతో ఇతరులకు సరుకులను పంపిణీ చేసే అవకాశం లేకుండా పోయింది. సరుకుల తూకం సరిగా ఉంటేనే ఈ-పాస్ యంత్రం నమోదు చేసుకుంటుంది. తద్వారా నిత్యావసరాలు సక్రమంగా, సరైన తూకంతో వినియోగదారులకు అందుతున్నాయి. ఈ-పాస్ ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా నిత్యావసర సరుకులు పొందేందుకు వినియోగదారులకు సులంభంగా మారింది. ప్రారంభంలో ఈ-పాస్ యంత్రాలు మొరాయించినప్పటికీ ప్రస్తుతం విజయవంతంగా పనిచేస్తున్నాయి. లబ్ధిదారుడి ఫోన్ నెంబర్‌ను ఈ-పాస్‌కు అనుసందానం చేయటంతో రేషన్ తీసుకున్న వెంటనే మెసేజ్ వస్తుంది. నేటివరకు రేషన్ డీలర్ వద్ద ఉన్న జాబితా ఆధారంగా సరుకులు అందించారు. సదరు కార్డుదారు వచ్చినా, ఆ పేరుమీద ఇంకెవరు వచ్చినా సరుకులు ఇచ్చేవారు. చాల మంది లబ్ధిదారులు ఇతర పనులు చేసుకోవడం, తదితర కారణాలతో రేషన్ తీసుకోవటం మరిచిపోయేవారు. దీంతో రేషన్ దుకాణాలకు వెళ్లని వారి సరుకులు మిగిలి పోయేవి. మిగిలిపోయిన రేషన్ సరుకులు పక్కదారి పడుతున్నట్లు సర్కార్ గుర్తించింది. నల్లబజార్‌కు తరలుతోన్న రేషన్ బియ్యాన్ని అరికట్టేందుకు జిల్లాలో ఈ-పాస్ విధానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో అసలు కార్డులు, బోగస్ కార్డుల జాబితా సులభంగా బయటపడుతున్నాయి. ప్రస్తుతం అమలవుతున్న ఈ-పాస్ విధానం డీలర్లకు మింగుడు పడటం లేదు. తమకు గిట్టుబాటు కావటం లేదని వాపోతున్నారు.


18 శాతం మిగులుతున్న బియ్యం..

ప్రస్తుతం అమలవుతున్న ఈ-పాస్ విధానంతో జిల్లాలో రేషన్ 18 శాతం బియ్యం మిగిలిపోతున్నాయి. జిల్లాలో మొత్తం 918 రేషన్ షాపులు ఉండగా 5,18,217 రేషన్ కార్డులు ఉన్నాయి. అందులో పట్టణ ప్రాంతంలో 1,85,102 కార్డులు ఉండగా గ్రామీణ ప్రాంతంలో 3,33,113 ఉన్నాయి. ఇందులో 20 నుంచి 30 శాతం బోగస్ కార్డులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గత నెల గ్రామీణ ప్రాంతానికి 7,228 టన్నుల బియ్యం కేటాయించగా 6,370 టన్నులు పంపిణీ చేశారు. 821 టన్నుల బియ్యం మిగిలింది. అలాగే పట్టణ ప్రాంతానికి 8310 టన్నుల బియ్యం కేటాయించగా 2600 టన్నులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 636 టన్నుల బియ్యం మిగిలింది. పట్టణ, గ్రామీణ ప్రాంతంలో కలుపుకుని మొత్తం గత నెల 1457 టన్నుల బియ్యం మిగిలింది.

విజయవంతంగా ఈ-పాస్ అమలు..


డీఎస్‌వో గౌరీ శంకర్

జిల్లాలో ఈ-పాస్ విధానం విజయవంతంగా అమలవుతుంది. గత నెల 18 శాతం బియ్యం నిల్వలు మిగిలాయి. మొదటి విడత అర్బన్, రెండో విడతగా రూరల్‌లో ఈ పాస్ విధానాన్ని అమలు చేశాం. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నాం.













పేదరిక నిర్మూలనే ధ్యేయం

- ఆదాయంలో సంక్షేమానికి సింహభాగం
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టం
- రాష్ట్ర ఆదాయంలో 21 శాతం వృద్ధి రేటు
- కోటి ఎకరాలకు నీరందించటమే లక్ష్యం
- 93 లక్షల మందికి బతుకమ్మ చీరలు
- డిప్యూటీ సీఎం మహమూద్ అలీ


పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్: పేదరిక నిర్మూలనే ధ్యేయమని డిప్యూటీ సీఎం మహమూద్ అలీ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. ప్రజలకు కనీస జవన భద్రతను కల్పించేందుకు సంక్షేమ రంగానికి పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు కనీస భద్రతను కల్పించేందుకు సంక్షేమ రంగానికి రాష్ట్ర ఆదాయంలో సింహభాగం వెచ్చిన్నామని 2016-17 ఆర్థిక సంవత్సరంలో 21 శాతం ఆదాయ వృద్ధిరేటుతో తెలంగాణ దేశంలోనే అగ్ర భాగాన నిలిచిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న పారదర్శక విధానాల వల్ల, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణ వల్ల ఈ ఫలితం వచ్చిందని చెప్పారు. అందరికి విద్య అందించాలనే రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల కోసం 522 గురుకులాలను నెలకొల్పటం జరిగిందని తెలిపారు. కల్తీ విత్తనాలతో రైతాంగం నష్టపోకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మార్కెట్లో రైతులు పంట నిల్వ చేసుకునేందుకు 22.5 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యం కలిగిన గోదాంలు అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని వివరించారు. రైతులు అనుభవిస్తున్న కష్టాలను దూరం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆదర్శవంతమైన పథకాన్ని వచ్చే సంవత్సరం ప్రవేశ పెట్టేందుకు సిద్దంగా ఉందని చెప్పారు. సంవత్సరంలో రెండు పంటల కోసం ఎకరానికి రూ. 8 వేల చొప్పున రాష్ట్రంలోని ప్రతీ రైతుకు వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వమే పెట్టుబడి పెట్టేందుకు సిద్దంగా ఉందని తెలిపారు. వ్యవసాయ రంగానికి పగటి పూట 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నట్లు, రాబోయే రోజుల్లో తెలంగాణ మిగులు విద్యుత్ రాష్ట్రంగా వెలుగొందేందుకు అవకాశముందని చెప్పారు. తెలంగాణకు జీవన రేఖలుగా ఉన్న గొలుసు కట్టు చెరువులను పునరుద్దరించేందుకు మిషన్ కాకతీయ పథకాన్ని అమలు చేస్తున్నట్లు, మొత్తం 46,500 చెరువుల్లో ఇప్పటికి 20 వేల చెరువులను పునరుద్దరించటం జరిగిందని చెప్పారు. తెలంగాణలో కోటి ఎకరాలకు పైగా నీరందించడం లక్ష్యంగా సంవత్సరానికి రూ. 25 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ నీటి పారుదల రంగానికి అగ్ర ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. భూమి రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తుతున్నాయని చెప్పారు. చిన్న చిన్న సమస్యల కోసం రైతులు రెవరెన్యూ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరగాల్సి వస్తుందని, నిజాం కాలం నుంచి అనుసరించిన భూమి రికార్డుల పద్దతి తెలంగాణ పరిస్థితులకు అనుగుణమైందని, ఈ పద్దతిని ఉమ్మడి రాష్ట్రంలో ధ్వంసం చేశారని తెలిపారు. ఒక సమగ్రమైన భూ రికార్డుల విధానాన్ని ఇప్పటి అవసరాలకు తగిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తుందని తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తునా భూముల సర్వే చేపట్టిందని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నడుం బిగించిందని తెలిపారు. గొల్ల, కురుమ, యాదవులను ఆదుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 12 లక్షల గొర్రెలను 57 వేల కుంటుబాలకు అందించటం జరిగిందని తెలిపారు. చేపల పెంపకాన్ని ఒక పరిశ్రమ స్థాయికి చేర్చేందుకు సమగ్ర చర్యలను తీసుకుంటుందని తెలిపారు. చేనేత, పవర్‌లూమ్ కార్మికులను ఆదుకుంటుందని తెలిపారు. చేనేత కార్మికులకు అవసరమైన నూలుతో పాటు అద్దకానికి అవసరమైన రసాయనాలను 50 శాతం సబ్సిడితో అందిస్తున్నట్లు చెప్పారు. బతుకమ్మ పండగకు రేషన్ కార్డు ఉన్న 93 లక్షల మందికి చేనేత చీరలను అందివ్వబోతున్నట్లు తెలిపారు. వరంగల్‌లో అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కు, సిరిసిల్లలో అపరెల్ పార్కు నిర్మాణాలకు కొద్దిరోజుల్లోనే ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుందని స్పష్టం చేశారు. నాయి బ్రాహ్మణులకు ఒక్కొరికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందించే పథకాన్ని ప్రవేశ పెట్టబోతున్నట్లు తెలిపారు. రజకులకు బట్టలు శుభ్రం చేసేందుకు అధునాతన యంత్రాలను అందించేందుకు సన్నద్దమైనట్లు తెలిపారు. జిల్లాలో 328 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమల స్థాపనకై 623 అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మూడు మెగా పరిశ్రమలు రూ. 1280.22 కోట్ల పెట్టుబడితో 1850 మందికి ఉపాధి లక్ష్యంతో స్థాపించటం జరిగిందని తెలిపారు. గ్రీన్ ఫార్మసిటీ, ఇతర పారిశ్రామిక సంస్థల ఏర్పాటు కోసం 7,939 ఎకరాల భూమిని జిల్లాలో అందుబాటులో ఉంచటం జరిగిందని చెప్పారు. అంబేద్కర్ ఓవర్సీస్ నిధి స్కాలర్‌షిప్ పథకం కింద జిల్లాలో 44 మంది విద్యార్థులకు రూ. 3.32 కోట్లు ఉన్నత విద్యకోసం మంజూరు చేయటం జరిగిదని వివరించారు. జిల్లాను గుడుంబ రహిత జిల్లాగా రూపొందించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా గుడుంబా తయారీ, అమ్మకాలు వృత్తిగా ఏర్పరచుకొని ప్రస్తుతం భృతిని కోల్పోయిన 335 మందికి ఒక్కొక్కరికి రెండు లక్షల ఆర్థిక సహాయంతో పాటు పునరావాసం కల్పిస్తున్నట్లు చెప్పారు. రైతులకు మంజూరు చస్తున్న సబ్సీడీలను నేరుగా (డీబీటీ) వారికే అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాను పైలట్ ప్రాజెక్టు కింద ఎన్నుకోగా ఇప్పటి వరకు 204 ఈ పాస్ యంత్రాలను ఎరువుల దుకాణాల యజమానులకు అందించి విక్రయించటం జరుతుందని తెలిపారు. రైతుల సమగ్ర సర్వే కింద జిల్లాలో 197,719 మంది రైతులకు గాను ఇప్పటి వరకు 90 శాతం అనగా 1,77169 మంది రైతుల భూములపై సమగ్ర సర్వే నిర్వహించినట్లు చెప్పారు. రైతు రుణమాఫీ కింద మూడు, నాల్గు విడతల కింద సుమారు 499 కోట్ల రూపాయలను 1,99,672 మంది రైతుల ఖాతాల్లో జమ చేయటం జరిగిందని తెలిపారు. వంద శాతం పన్నులు వసూలు చేయబడిన 40 గ్రామ పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం నిధుల నుండి సుమారు రూ.3.61 కోట్లు ఫర్మామెన్స్ గ్రాంట్ విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ఈ సారి కొత్తగా కడ్తాల, కొందుర్గు మండలంలో రెండు కేజీబీవీలను ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. 238 ఉన్న పాఠశాలల్లో విద్యార్థులకు డిజిటల్ బోధన చేస్తున్నట్లు చెప్పారు. మహిళా సాధికారత కింద 826 మహిళా సంఘాలకు రూ.29 కోట్లు బ్యాంకు లింకేజి ద్వారా అందించినట్లు వివరించారు. స్వయం ఉపాధి కింద స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.78 లక్షలు బ్యాంకుల ద్వారా ఇప్పించినట్లు తెలిపారు. వెబ్‌ల్యాండ్ ద్వారా పహాణీల్లోని లోపాలను సరిచేసే ప్రక్రియ జిల్లాలో యుద్ద ప్రాదిపదికన జరుగుతున్నట్లు చెప్పారు. జిల్లాలో ఆపద్బాంధవు పథకం కింద 263 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున కోటి 31 లక్షల 50 వేల ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు. రానున్న రబీ సీజన్‌లో వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు, సైబరాబాద్ పోలీసు కమీషనర్ సందీప్ శాండీల్య, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛ’ మేడ్చల్


హోంమంత్రి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న కలెక్టర్ ఎం.వి. రెడ్డి

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్ జిల్లా ప్రతినిధి): జిల్లా యంత్రాంగం సంపూర్ణ పారిశుధ్యం దిశగా అడుగులు వేస్తోంది. స్వచ్ఛ భారత్ మిషన్ అభియాన్‌లో భాగంగా ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంది. జిల్లాలో 100 శాతం మరుగదొడ్లను నిర్మించడంతో మంగళవారం ప్రభుత్వం జిల్లాను స్వచ్ఛ ‘మేడ్చల్’గా ప్రకటించింది. స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకల్లో హోంమంత్రి నాయిని నర్సింహా రెడ్డి బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ్‌భారత్ మిషన్ అభియాన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సంకల్పించింది. ఒక్కో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.12వేల వరకు మంజూరు చేసింది. జిల్లా యంత్రాంగం గ్రామీణ ప్రాంతాల్లో పల్లెల్లో ఇంటింటికి మరుగుదొడ్డిని నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకుంది. కొత్తగా ఏర్పడిన జిల్లాను బహిరంగ మల విసర్జన రహితంగా రూపుదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించింది. స్వచ్ఛ్‌భారత్ మిషన్ లో భాగంగా జిల్లా పంచాయతీశాఖ, డీఆర్‌డీఏ, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖలు మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామాల్లో అవగాహన కల్పించారు. ఆగస్టు 15 నాటికి 100శాతం వోడీఎఫ్ జిల్లాగా ప్రకటించేందుకు వీలుగా అధికారులు కృషి చేశారు. అనుకున్న సమయానికి లక్ష్యాన్ని చేరుకున్నారు. మహిళా సంఘాలు, యువజన సంఘాలు, స్వచ్ఛందసంస్థల సహకారంతో ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించేందుకు చర్యలు తీసుకున్నారు.

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలి

● జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి


పతాకావిష్కరణ అనంతరం వందన సమర్పణ చేస్తున చైర్‌పర్సన్

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపించాలని జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్‌లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలను నిర్వహించారు. జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశం గర్వించే స్థాయిలో తెలంగాణ అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అందరికి చేరుతున్నాయిని తెలిపారు. అమ్మ ఒడి, కేసీఆర్ కిట్ పథకం పేద మహిళలకు దేవుడిచ్చిన వరంలా మారిందన్నారు. కులవృత్తులకు ప్రొత్సాహం అందుతోందని, మహిళా సాధికారత కింద 826 మహిళా సంఘాలకు రూ.29 కోట్లు బ్యాంకు లింకేజి కింద రుణాలను అందించామని అన్నారు.

జిల్లా అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలి

జిల్లా అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని జేసి సుందర్ అబ్నార్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ వద్ద ఉదయం 7.45 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనరంతం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో ప్రవేశ పెడుతున్న పథకాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రభత్వం ముందుకు సాగుతుందన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంపై..

గాంధీభవన్‌లోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంపై మువ్వన్నల జెండా రెపరెపలాండింది. డీసీసీ అధ్యక్షుడు క్యామె మల్లేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన మహనీయులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ డి.రాంరెడ్డి, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

అధికారుల అలసత్వం.. సిబ్బంది నిర్లక్ష్యంతో జెండాకు అవమానం జరిగింది. పైకి వెళ్లి ఎగరాల్సిన జెండా ముడి వీడక ఎగరలేదు. అక్కడే ఉన్న అధికారులు స్పందించి దిక్కుతోచని స్థితిలో ఓ విద్యార్థిని జెండా కర్రపైకి ఎక్కించారు. ఆ విద్యార్థి జెండాకు అడ్డు తగిలిన ముడిని విడదీయడంతో జెండా రెపరెపలాడింది. ఈ సంఘటన కొందుర్గు మండల కేంద్రంలోని అంగన్‌వాడి - 1 కేంద్రం ముందు మంగళవారం జరిగింది. ఇది గమనించిన ప్రజలు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యానికి ముక్కున వేలేసుకున్నారు. - కొందుర్గు

